ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా, నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065
vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు




Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 56 శనివారం 07 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-
Published From : Rangareddy, Hyderabad e- paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 56 Saturday 07 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

- మరి అధికారులు నిద్రిస్తున్నారా లేక నటిస్తున్నారా..?
- మహేశ్వరం మండలంలో అక్రమ మట్టి మాఫియా రాజ్యం కేబీ తండాలో
- లంచాలకు లొంగిన అధికారులు, మూగబోయిన పోలీస్ యంత్రాంగం
- రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని కేబీ తండాలో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.
- అధికారుల నిర్లక్ష్యం, పోలీసుల మౌనం,పభుత్వ భూముల దోపిడీపై

**వార్త సంధ్య ప్రత్యేక కథనం**

# మహేశ్వరంలో మట్టి మాఫియా



## మట్టి తవ్వకాలు యథేచ్ఛగా...

## కేబీ తండాలో పగలురాత్రి మట్టి దందా..?



**హైదరాబాద్/రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 6 (వార్త సంధ్య):** తెలంగాణ రాష్ట్రంలో అక్రమాలు, అవినీతి రోజురోజుకు పెరిగిపోతున్నాయన్న విమర్శలు ఇప్పటికే ప్రజల్లో బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినా అక్రమ దందాలు మాత్రం రూపం మార్చుకుని కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మైనింగ్, ఇసుక, మట్టి తవ్వకాల విషయంలో అధికారుల వైఫల్యం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. అలాంటి పరిస్థితులే ఇప్పుడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని కేబీ తండాలో వెలుగు చూస్తున్నాయి.మహేశ్వరం మండలంలో అక్రమ మట్టి మాఫియా రాజ్యం సాగుతోందన్న ఆరోపణలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ప్రభుత్వ భూములే లక్ష్యంగా భారీ యంత్రాలతో పగలురాత్రి తేడా లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత శాఖలు చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.

### కేబీ తండాలో జోరుగా అక్రమ మట్టి తవ్వకాలు

మహేశ్వరం మండలంలోని కేబీ తండా పరిసర ప్రాంతాల్లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూములు, ఖాళీ స్థలాలు, తండా సమీపంలోని పొలాల్ని లక్ష్యంగా చేసుకుని మట్టి మాఫియా భారీ జేసీబీలు, హిటాచీలతో మట్టి తవ్వేస్తోంది. ఈ తవ్వకాలు పగలు కంటే రాత్రివేళల్లో మరింత జోరుగా కొనసాగుతున్నాయని తండావాసులు చెబుతున్నారు. 15 నుంచి 20 అడుగుల లోతు వరకు బూతులు పెట్టిపోవడం వారి ధైర్యానికి అద్దం పడుతుంది.నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలకు మైనింగ్ శాఖ అనుమతులు, పర్మిట్లు తప్పనిసరి. కానీ కేబీ తండాలో జరుగుతున్న తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ అక్రమ మట్టి లారీలు వరుసగా రోడ్లపై తిరుగుతుండటం, వాటిపై చర్యలు లేకపోవడం అధికారుల పాత్రపై సందేహాలను పెంచుతోంది.

### లంచాలకు లొంగిన అధికారులు?

అక్రమ మట్టి తవ్వకాలు ఇంత బహిరంగంగా జరుగుతున్నా సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు స్పందించకపోవడం వెనుక లంచాల వ్యవహారం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మట్టి మాఫియాతో చేతులు కలిపి భారీగా మామూళ్లు తీసుకుంటూ అధికారులు మౌనం పాటిస్తున్నారని తండావాసులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు జరిగితే వెంటనే కేసులు నమోదు చేయాలి. యంత్రాలు, లారీలు సీజ్ చేయాలి. కానీ ఇక్కడ అలాంటి చర్యలే కనిపించడం లేదు. ఇదంతా అధికారుల కనుసైగల్లోనే సాగుతోందా? అన్న అనుమానాలు ప్రజల్లో మరింత బలపడుతున్నాయి.



ఇంటి పై విరిగిపడ్డ విద్యుత్ స్తంభం

### మూగబోయిన పోలీస్ యంత్రాంగం

అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించాల్సిన పోలీస్ యంత్రాంగం పూర్తిగా మూగబోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రివేళల్లో మట్టి తరలిస్తున్న లారీలు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా తిరుగుతున్నాయి. చెక్‌పోస్టులు లేవు, గస్తీ లేదు, నిఘా లేదు. ఇదే పరిస్థితి కొనసాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే అక్రమ మట్టి దందా ఒక్కరోజులోనే ఆగిపోతుందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. కానీ పోలీసుల నిర్లక్ష్యం లేదా మాఫియాతో కుమ్మక్కవడం వల్లే ఈ దందా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన అక్రమ మట్టి లారీ తప్పిన పెను ప్రమాదం

ఇటీవల కేబీ తండాలో చోటుచేసుకున్న ఓ ఘటన పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో స్పష్టంగా చూపిస్తోంది. రాత్రి సమయంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న ఓ లారీ అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాలుగు విద్యుత్ స్తంభాలు వరుసగా కూలిపోయి సమీపంలోని ఇండ్లపై పడిపోయాయి. ఈ ఘటనతో తండావాసులు ప్రాణభయంతో ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. కానీ కొద్ది సేపు ఆలస్యం జరిగి ఉంటే పరిస్థితి మరింత విషమంగా మారేదని స్థానికులు చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఉన్న ఇళ్లపై స్తంభాలు కూలి ఉంటే ఎవరి బాధ్యత అన్న ప్రశ్న ఇప్పుడు అందరి నోట వినిపిస్తోంది.



15 అడుగులకు పైగా లోతులో మట్టి తీస్తున్న జెసిబి

### ప్రజల ప్రాణాలతో చెలగాటం ఎవరి బాధ్యత?

అక్రమ మట్టి మాఫియా ఇష్టారాజ్యంగా తిరుగుతున్న లారీల వల్ల తండావాసుల ప్రాణాలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోలేదని, లారీలు సీజ్ చేయలేదని, మట్టి మాఫియా నిర్వాహకులపై కేసులు నమోదు కాలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం అధికారుల వైఫల్యమా? లేక అధికారుల కనుసైగల్లోనే అక్రమ దందా కొనసాగుతోందా? అన్న సందేహాలు మరింత బలపడుతున్నాయి.

### ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం

అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లుతోంది. మైనింగ్ రాయల్టీలు, పర్మిట్ ఫీజులు చెల్లించ కుండా మట్టి తరలించడంతో కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి దూరమవుతోంది. ఇదంతా ప్రజల సొమ్మే అక్రమంగా మాఫియా జేబుల్లోకి వెళ్లిపోతున్న పరిస్థితి. అంతేకాదు, అక్రమ తవ్వకాల వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోంది. భూమి లోతులు పెరిగి నీటి ప్రవాహం మారుతోంది. వర్షాకాలంలో వరద ప్రమాదం పెరిగే అవకాశాలు ఉన్నాయి. నేల గర్భజల స్థాయిపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ఎందుకు స్పందించని రెవెన్యూమైనింగ్ పోలీస్ శాఖలు?

అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖలపై ఉంటుంది. కానీ కేబీ తండా విషయంలో ఈ మూడు శాఖలు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తండావాసుల నుంచి ఉత్పన్నమవుతున్నాయి.ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం, తనిఖీలు జరపకపోవడం, అక్రమ యంత్రాలను సీజ్ చేయకపోవడం వెనుక ఏదో లోతైన వ్యవహారం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాది, కారులు స్పందించి సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

ఇకనైనా అధికారులు స్పందించకపోతే రానున్న రోజుల్లో మరింత పెద్ద ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మట్టి మాఫియాపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమాలకు దిగుతామని కూడా హెచ్చరిస్తున్నారు. మహేశ్వరం మండలంలోని కేబీ తండాలో కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకపోతే ఈ మౌనం మరిన్ని ప్రమాదాలకు దారి తీస్తుందన్న భయం రోజురోజుకూ పెరుగుతోంది.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా గుట్టురట్టు..

## రూ. 10.62 లక్షల విలువైన సొత్తు స్వాధీనం..





వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

చైన్ స్నాచర్లు, బైక్ దొంగలపై బిఎన్ఎస్ చట్టం కింద కఠిన కేసులు నమోదు..

**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 06 ( వార్త సంధ్య ) –** జిల్లాలో ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ హెచ్చరించారు. రామాపురం మరియు రాయచోటి పోలీసులు సమన్వయంతో పనిచేసి, రెండు వేర్వేరు ఆపరేషన్లలో అంతర్ రాష్ట్ర దొంగల ముఠాలను అరెస్ట్ చేసినట్లు రాయచోటి పోలీసు కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు.

కేసుల వివరాలు మరియు సెక్షన్ల నమోదు..

రామాపురం ఆపరేషన్ (చైన్ స్నాచింగ్ & బైక్ చోరీలు)

రామాపురం పరిధిలో వరుస చోరీలకు పాల్పడుతున్న దర్శినాల ఏడుకొండలు, పందిటి ఉదయ్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిపై బిఎన్ఎస్ సెక్షన్ 304 (చైన్ స్నాచింగ్), 303(2) (దొంగతనం) కింద కేసులు (జతీ. చీశీ: 116/2025, 05/2026, 15/2026, 16/2026) నమోదు చేశారు. వీరి వద్ద నుండి 62 గ్రాముల బంగారం మరియు రెండు మోటార్ సైకిళ్లను (మొత్తం విలువ: రూ. 10,62,320/-) స్వాధీనం చేసుకున్నారు.

మరొక దాడి రాయచోటి ఆపరేషన్ (మహిళా దొంగల ముఠా)

రాయచోటి బస్ స్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులను మోసగించి సొత్తు దోచుకుంటున్న జోగిరి వెంకట లక్ష్మి, జోగిరి అంజనమ్మలను అరెస్ట్ చేశారు. వీరిపై దీచీూ సెక్షన్ 303(2) కింద కేసు (జతీ.చీశీ. 49/2026) నమోదు చేసి, వారి నుండి లాంగ్ చైన్, చోకర్, కమ్మలు మరియు నక్లెస్‌లను రికవరీ చేశారు.

ప్రజలకు ఎస్పీ కీలక సూచనలు..

బంగారు ఆభరణాల విషయంలో ప్రజలు స్వయం రక్షణ పాటించాలని ఎస్పీ సూచించారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో విలువైన ఆభరణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి వ్యాపార సంస్థ, ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరస్థులను త్వరగా పట్టుకోవచ్చని మీ వీధిలో లేదా పరిసరాల్లో కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ..

నేరస్తులను చాకచక్యంగా పట్టుకున్న అధికారులను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందిస్తూ నగదు బహుమతులు అందజేశారు. రాయచోటి డిఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్, లక్కిరెడ్డిపల్లి సీఐ కృష్ణమరాజు నాయక్, రాయచోటి ఇన్స్పెక్టర్ చలపతి, రామాపురం ఎస్ఐ శివకుమార్, రాయచోటి ఎస్ఐ విష్ణు వర్ధన్, పీసీలు అబ్దుల్ కలాం, శ్రీనివాసులు, రవీంద్ర రాజు, నవీన్ కుమార్ మరియు సిసిఎస్ సిబ్బంది బర్కత్, మహేంద్ర, హోంగార్డులు గంగిరెడ్డి, తాహర్ బాషాలకు నగదు రివార్డ్ ఇచ్చి ప్రోత్సహించారు..

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

NO SMOKING ALCOHOL
SAY NO TO DRUGS

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 56 శనివారం 07 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 56 Saturday 07 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి,
# మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి?

- నిజామాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి
- 'కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తారనే కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగించాం'
- 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారింది
- కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా నిజామాబాద్‌కు ఏం చేయలేదు
- కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు
- కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు
- కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి?
- మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానికాన్ని కోరారు



**వార్త సంధ్య, నిజామాబాద్, ఫిబ్రవరి 06 :** లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని బీజేపీ చెప్పిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌ను అరెస్టు చేస్తారని కాళేశ్వరం కేసును సీబీఐకి అప్పగిస్తే ఇంతవరకు అతి లేదు గతి లేదని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అసలు కిషన్‌రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రశ్నించిన సీఎం కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని ధ్వజమెత్తారు. ఎప్పుడో కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి? అని ప్రతిపక్షంపై ప్రశ్నలు సంధించారు. నిజామాబాద్ జిల్లా బర్దిపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. ఫిబ్రవరి 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా - మిగతా 3 లో

## పేదరిక నిర్మూలనకు
# సరికొత్త పథకం

- కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' తరహా పథకం తెస్తున్నామన్న సీతక్క
- సర్వే చేయించి పేదరికంలో ఉన్నవారిని గుర్తిస్తామన్న మంత్రి
- ప్రతి పేద కుటుంబానికి సాయం అందిస్తామని వెల్లడి



**వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 06 :** తెలంగాణ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' మోడల్ ను అనుసరించి ఈ పథకానికి రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. కేరళలో ఒక సర్వే నిర్వహించారని... దాని ద్వారా 65 వేల మంది పేదలను గుర్తించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని సీతక్క తెలిపారు. అదే తరహాలో తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సర్వే చేయించి, పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి తగిన సాయం అందిస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడినా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## విదేశాల్లోనూ మన యూపీఐ
# 8 దేశాల్లో సేవలు ప్రారంభం




- విదేశాలకు కూడా విస్తరించిన యూపీఐ సేవలు
- డిజిటల్ చెల్లింపుల్లో గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతున్న భారత్
- ఇండియా స్టాక్ కోసం 23 దేశాలతో కేంద్ర ప్రభుత్వ ఒప్పందాలు
- రాజ్యసభలో వివరాలు వెల్లడించిన కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద
- జనవరి నెలలో రికార్డు స్థాయిలో పెరిగిన యూపీఐ లావాదేవీలు

**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 06 :** భారత్ అభివృద్ధి చేసిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తూ, డిజిటల్ చెల్లింపుల రంగంలో దేశాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలుపుతున్నాయి. యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్, ఖతార్ దేశాల్లో ప్రస్తుతం యూపీఐ సేవలు అందుబాటులోకి - మిగతా 3 లో


3 లో

## ఇస్లామాబాద్‌లో
# భారీ పేలుడు

- 15 మంది మృతి
- ఇస్లామాబాద్‌లోని షియా మసీదులో భారీ పేలుడు
- ఘటనలో 15 మంది మృతి,
- 80 మందికి పైగా గాయాలు
- శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో జరిగిన దాడి
- ఇది ఆత్మాహుతి దాడి అని అనుమానిస్తున్న అధికారులు


## బీజేపీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

- తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా
- బీజేపీ గెలిస్తే పెండింగ్ పనులతో పాటు వసతులు కల్పిస్తామన్న రామచందర్ రావు
- యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ


3 లో

## రాహుల్ గాంధీకి సిక్కు మతంపై ద్వేషం ఉందన్న ప్రధాని మోదీ

- తీవ్రంగా స్పందించిన ఖర్గే
- ప్రధాని ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటీ లేదని విమర్శలు
- సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపణ



**వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 06 :** రాహుల్ గాంధీలో, కాంగ్రెస్ పార్టీలో సిక్కుమతంపై ద్వేషం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రధాని ప్రసంగం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. గురువారం ప్రధాని మోదీ రాజ్యసభలో చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని విమర్శించారు. మోదీ 97 నిమిషాల పాటు ప్రసంగించారని కానీ ఏమాత్రం ఉపయోగం లేని ప్రసంగం అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం విషయంలో తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్క దానికి కూడా ఆయన స్పందించలేదని అన్నారు. ఆయన కేవలం 100 సంవత్సరాలు, 75 సంవత్సరాలు, 50 సంవత్సరాలు అంటూ ఏదేదో మాట్లాడారని - మిగతా 3 లో


3 లో

## జగన్ గుంటూరు పర్యటన

- పలువురు నేతలపై కేసులు నమోదు
- గుంటూరులో అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన జగన్
- జగన్ పర్యటన సందర్భంగా ర్యాలీలు నిర్వహించిన పలువురు వైసీపీ నేతలు
- ట్రాఫిక్ కు అంతరాయం కలిగించారంటూ కేసులు నమోదు

## మనకెందుకులే అనుకోవద్దు
## ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది



- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు
- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య
- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ

**వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 06 :** ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం - మిగతా 3 లో

## బలప్రదర్శన కాదు..
# అభివృద్ధి ముఖ్యం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు
- బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తామని వెల్లడి
- గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ
- భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ
- కర్నూలు జిల్లాలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు




**వార్త సంధ్య, కర్నూలు , ఫిబ్రవరి 06 :** వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, - మిగతా 3 లో

# సంపాదకీయం

## మమత 'సర్' పోరు

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేడు సుప్రీంకోర్టులో ప్రత్యక్షమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను సవాల్ చేస్తూ, తన రాష్ట్రంలో దానిని తక్షణం ఆపివేయాలంటూ ఆమె న్యాయపోరాటం చేస్తున్నారు. సర్ అమలు న్యాయబద్ధం కాదంటూ ఆమెపార్టీ ఇటీవల కోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. విచారణ నేడు జరుగుతున్న నేపథ్యంలో, జడ్ ప్లస్ కేటగిరీ భద్రత ఉన్న ఆమెకు కోర్టుకూడా వ్యక్తిగత హాజరుకు అనుమతించడంతో ఢిల్లీలోనే ఉన్న మమత వచ్చి సర్ మీద తన అభ్యంతరాలను స్వయంగా విన్నవించుకుంటారని మీడియా అంటోంది.మమతా బెనర్జీ తన 'సర్' వ్యతిరేకపోరాటాన్ని దేశరాజధానికి మార్చి రాజకీయంగా మంచి ఎత్తు వేశారని విశ్లేషకుల అంచనా. సోమవారం సీఈసీతో భేటీకోసం ఆమె ఆదివారం ఢిల్లీలో ఒక పెద్ద బృందంతో కాలూనారు. పార్టీ నాయకులు, కార్యకర్తల నినాదాలు, నిరసనల హడావుడి ఎలాగూ ఉండగా, సర్‌తో నష్టపోయినవారంటూ కొందరిని ఆమె తనతోపాటు ఢిల్లీ తీసుకువచ్చారు. నిరసన ఘాటుగా ఉండాలంటే నల్లబాడ్జీలు సరిపోవని అనుకున్నారేమో, సదరు సర్ బాధితులతో పాటు తాను కూడా నల్లశాలువా కప్పుకొని ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ఎంత అమానుషమైనదో వివరించారు. సీఈసీతో జరిపిన గంటన్నర భేటీలోనూ ఏమి జరిగిందన్నది మనకు స్పష్టంగా తెలియదు కానీ, ఉభయపక్షాలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం మీద ఆమె తీవ్ర ఆరోపణలు చేశారని, తాము జవాబు చెబుతున్నప్పుడు మాత్రం తృణమూల్ నాయకులు ఉద్దేశపూర్వకంగా పదేపదే అడ్డుతగిలారని అధికారుల విమర్శ. గట్టిగా మాట్లాడుతూ మమత పలుమార్లు టేబుల్‌ను బలంగా చరిచారనీ, సమాధానం పూర్తిగా వినకుండానే ఆగ్రహంగా వెళ్ళిపోయారని వారంటున్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ అహంకారనీ, జమీందారులాగా ప్రవర్తిస్తూ తృణమూల్ బృందాన్ని అవమానించారని మమత ఆరోపణ. ఎప్పటిలాగానే ఆయనను బీజేపీ బ్రోకర్ అని ఆడిపోసుకున్నారామె. జగ్‌దీప్ ధన్‌కర్‌కు పట్టిన గతే జ్ఞానేశ్‌కూ పడుతుందని ఆమె జోస్యం చెప్పారు. ఢిల్లీలోని బంగభవన్‌కు రక్షణగా స్వరాష్ట్రం నుంచి పెద్దసంఖ్యలో పోలీసులను తెచ్చుకున్న ఆమె, ఢిల్లీ పోలీసులను కూడా అక్కడ మోహరించినందుకు మండిపడుతున్నారు.బెంగాలీల పేర్లు, ఇంటిపేర్ల స్పెల్లింగులో స్వల్ప తేడాలు సర్వసాధారణమనీ.పాత జాబితాలను డిజిటలైజ్ చేసే క్రమంలో కృత్రిమమేధ వినియోగం లక్షలాది ఓటర్లకు అన్యాయం చేసిందని, మైక్రో అబ్జర్వర్ల పేరిట ఎనిమిది వేలమందిని రంగంలోకి దించడం కూడా ఈసీబీజేపీ సంయుక్త కుట్రని ఆమె అంటున్నారు. ఓటరు జాబితాలో ఉన్న వృద్ధులను సైతం ఆస్పత్రిలో పురుడుపోసుకున్న ఆధారాన్ని ఈసీ అడుగు తోందని, నరేంద్రమోదీకి సైతం ఇది సాధ్యమేనా అని ఆమె ప్రశ్న.బిహార్‌లో సర్ సందర్భంగా, ఆధార్‌ను సైతం కాదన్న ఎన్నికల సంఘం చివరకు సుప్రీంకోర్టు ఒత్తిడికి లొంగి సరేనన్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగి లక్షలాదిపేర్లు గల్లంతైనాయి.పశ్చిమబెంగాల్‌లో సర్ ప్రక్రియను ఉద్దేశించి పక్షంరోజులక్రితం కూడా సుప్రీంకోర్టు కొన్ని ఆదేశాలు ఇచ్చింది. రెండు దశాబ్దాలనాటి జాబితాలతో కుస్తీపడుతున్న అధికారులు అనుభవిస్తున్న ఒత్తిడిని, పౌరులు ఓట్లు కోల్పోయే ప్రమాదాన్ని గమనించి కోర్టు కొన్ని ఆదేశాలు ఇచ్చింది. ముఖ్యంగా, పిల్లలూ వారి తల్లిదండ్రుల పేర్లు ఇంటిపేర్లలో స్వల్పతేడాలు, వేర్వేరు స్పెల్లింగులు, నమ్మశక్యం కానంత వయసు అంతరాలు వంటివి పరిష్కరించడానికి వీలుగా కోటీపాతికలక్షలమంది పేర్లను ఆయా గ్రామపంచాయతీలు, బ్లాక్, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శించాలనీ, జవాబు చెప్పుకోవడానికి తగినంత సమయం ఇవ్వాలని, విచారణ సమయంలో తగినంత సిబ్బందిని నియమించి, ప్రతీదశలోనూ రసీదులు ఇవ్వాలనీ, తుది నిర్ణయానికి కారణాలు తెలియచేయాలని కోర్టు మార్గనిర్దేశనం చేసింది. పాత జాబితాలను ప్రక్షాళించే బృహత్ కర్తవ్యాన్ని ఎన్నికల సంఘం నెత్తినెత్తుకోవడాన్ని ఎవరూ ఆక్షేపించడం లేదు. కానీ, ఎన్నికలు ముంచుకొస్తున్న రాష్ట్రాల్లో దానిని హడావుడిగా అమలుచేయడమే విమర్శలకు కారణమవుతున్నది. తీవ్రమైన ఒత్తిళ్ళు, గడువుల మధ్య బీఎల్‌వోలు పలురకాల తప్పులు చేయడంతోపాటు, అనేకమంది తీవ్ర అనారోగ్యం పాలైనారు. సర్ మంచిచెడులను మొదట్లోనే నిర్ధారించి, నిలువరించాల్సిన న్యాయస్థానాలు ఆ పని చేయని కారణంగా ఇప్పుడు ఎప్పటికప్పుడు ప్రక్రియను గాడినపెట్టవలసి వస్తున్నది.

## మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది

**మొదటిపేజీ తరువాయి** – పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు.హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

## జగన్ గుంటూరు పర్యటన

**మొదటిపేజీ తరువాయి** – అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించేందుకు వైసీపీ అధినేత చేపట్టిన గుంటూరు పర్యటన సందర్భంగా వైసీపీ నేతలు హల్ చల్ చేశారు. పోలీసు యాక్ట్ 30ను పట్టించుకోకుండా అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించారు. ఈ క్రమంలో పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం... నల్లపాడులో పోతిన మహేశ్, బలసాని కిరణ్ కుమార్ పై కేసు నమోదయింది. మంగళగిరిలో నూనె ఉమామహేశ్వర్ రెడ్డి, తాడేపల్లిలో దొంతిరెడ్డి వేమారెడ్డిపై, నగరంపాలెం ప్రాంతంలో పానుగంటి చైతన్య, నూరి ఫాతిమా, గుంటూరు పట్టాభిపురంలో అంబటి మురళిపై కేసులు నమోదయ్యాయి.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... వైసీపీ నేతలు చేపట్టిన ర్యాలీల కారణంగా గుంటూరులోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. పోలీసు నిబంధనలను ఉల్లంఘించడం, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించడం చట్ట విరుద్ధమని చెప్పారు. ఈ క్రమంలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## విదేశాల్లోనూ మన యూపీఐ 8 దేశాల్లో సేవలు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి** – వచ్చాయని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం పార్లమెంటుకు తెలియజేసింది.రాజ్యసభలో కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ వివరాలు వెల్లడించారు. యూపీఐ అంతర్జాతీయంగా ఆదరణ పొందడం వల్ల విదేశీ మారక ద్రవ్యం బదిలీలు పెరగడంతో పాటు, ఆర్థిక సమ్మిళితానికి ఊతం లభిస్తోందని ఆయన తెలిపారు. ప్రపంచ ఫిన్‌టెక్ రంగంలో భారత్ స్థానం మరింత బలపడుతోందని పేర్కొన్నారు.యూపీఐ మాత్రమే కాకుండా, భారత్ యొక్క డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) లేదా 'ఇండియా స్టాక్' ను పంచుకోవడం కోసం ఇప్పటికే 23 దేశాలతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు మంత్రి వివరించారు. డిజిటల్ ఐడెంటిటీ, డిజిటల్ చెల్లింపులు, డేటా మార్పిడి వంటి అంశాల్లో సహకారం కోసం ఈ ఒప్పందాలు జరిగాయని తెలిపారు. ఇందులో భాగంగా డిజిలాకర్ కోసం క్యూబా, కెన్యా, యూఏఈ, లావోస్‌లతో ఒప్పందాలు కుదిరాయి.భారత్ తన జీ20 అధ్యక్షతన 'గ్లోబల్ డీపీఐ రిపాజిటరీ'ని ప్రారంభించిందని, దీనికి అత్యధిక డిజిటల్ సొల్యూషన్స్ అందించిన దేశంగా భారత్ నిలిచిందని మంత్రి గుర్తుచేశారు. మరోవైపు, దేశీయంగానూ యూపీఐ వాడకం భారీగా పెరుగుతోంది. ఈ ఏడాది జనవరిలో రూ. 28.33 లక్షల కోట్ల విలువైన 21.70 బిలియన్ల లావాదేవీలు నమోదైనట్లు ఎన్‌పీసీఐ గణాంకాలు చెబుతున్నాయి.

## రాహుల్ గాంధీకి సిక్కు మతంపై ద్వేషం ఉందన్న ప్రధాని మోదీ

**మొదటిపేజీ తరువాయి** – ఎద్దేవా చేశారు.ఆర్మీ మాజీ చీఫ్ నరవణే రాసిన పుస్తకాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించగానే అధికార పార్టీ ఇబ్బంది పడిందని అన్నారు. సభలో అధికార పక్షం తమకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదని అన్నారు. లోక్ సభ, రాజ్యసభ ప్రజాస్వామ్యానికి రెండు స్థంభాలని, ఒక దానిలో ప్రతిపక్షాన్ని అణిచివేసి మరో సభలో మాట్లాడితే ఫలితం లేదని ఖర్గే అన్నారు.

# బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యం

**మొదటిపేజీ తరువాయి** – ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి– మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు.ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని



చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు.గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు.రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇస్లామాబాద్ లో భారీ పేలుడు

**మొదటిపేజీ తరువాయి** – పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో ఓ షియా మసీదు లక్ష్యంగా జరిగిన ఈ భీకర దాడిలో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను స్థానిక అధికారులు ధృవీకరించారు.ఇస్లామాబాద్‌లోని ఆగ్నేయ ప్రాంతమైన తర్లాయ్ కలాన్‌లోని ఖదీజతుల్ కుబ్రా మసీదులో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కావడంతో ప్రార్థనల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైన సమయంలో పేలుడు సంభవించడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించాయి. నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మసీదు ప్రధాన ద్వారం వద్ద దుండగుడు తనను తాను పేల్చుకుని ఉండవచ్చని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడిని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నఖ్వీ తీవ్రంగా ఖండించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టు ప్రాంగణంలో



జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ తాజా ఘటనతో రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి, మీరు కట్టిన ప్రాజెక్టులు ఎలా ఉన్నాయి?

**మొదటిపేజీ తరువాయి** – ఎగరవేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా తెలంగాణకు గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నకల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని జిల్లా ప్రజానీకాన్ని కోరారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిజామాబాద్ మురికి కూపంగా మారిందన్న ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఇందూరుకు ఏం చేయలేదన్నారు. కాళేశ్వరంపై కేంద్రప్రభుత్వం చర్యలు ఏమైయ్యాని బీజేపీని అడుగుతున్నట్లు చెప్పారు.

**మళ్లీ అధికారంలోకి కాంగ్రెస్ :** నిజామాబాద్ పసుపు బంగారంతో పోటీ పడేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శం అని కొనియాడారు. నిజామాబాద్ రైతుల పోరాటం దేశానికే ఆదర్శమని ప్రశంసలు కురిపించారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. నిజామాబాద్‌లోని ప్రాజెక్టుల పూర్తికి, అదనపు నిధులు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు.టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో నిజామాబాద్‌లో అభివృద్ధి పనులు చేస్తున్నామని సీఎం తెలిపారు. నిధులు విడుదల చేసి మున్సిపాల్టీలను అభివృద్ధి చేయాలనుకున్నా, 90 శాతం మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్ సభ్యులే ఉన్నారని అన్నారు. ఒకవేళ నిధులు ఇచ్చినా అభివృద్ధి చేస్తారనే నమ్మకం లేదని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మున్సిపాల్టీల్లో వేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.

**నిజామాబాద్‌కు ఏం తెచ్చారు :** బీజేపీలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు పరపతి లేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నిజామాబాద్‌ను ఎందుకు స్మార్ట్ సిటీగా ప్రకటించలేదు? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తెలంగాణకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావడం లేదని ఆక్షేపించారు. నిజామాబాద్‌కు ఏం తెచ్చారని ధర్మపురి అర్వింద్‌ను అడుగుతున్నట్లు చెప్పారు.తాను అందిరి వాడినని తనకు కులం, మతం లేదని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో అన్నారు. అన్ని మతాలను, కులాలను సమన్వయం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రెండుసార్లు ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్‌కు ధర్మపురి అర్వింద్ ఏం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా స్పందిస్తూ "లక్షల




మందికి రేషన్ కార్డులు ఇచ్చాం, 3.17 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం, గ్రూప్–1 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం చేశారు."

**7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం :** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ తెలిపారు. దేశంలోనే తొలిసారి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించడం కాంగ్రెస్ పార్టీ ఘనత అని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రచారంలో కార్యకర్తలు మన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని చెప్పారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని, 2023 బీఆర్ఎస్ ప్రభుత్వం ఖరీఫ్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు.

# బీజేపీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర సహ ఇన్‌ఛార్జ్‌లు అశోక్ పర్ణామి, రేఖా శర్మతో కలిసి 'వికసిత్ తెలంగాణ.. బీజేపీ సంకల్ప పత్రం' పేరుతో మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ గెలిస్తే పెండింగ్ పనుల్లో వెసులుబాటు కల్పిస్తామని, మోడ్రన్ మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఫైనాన్స్ కమిషన్ ఇచ్చే నిధులను పారదర్శకంగా ఖర్చు చేస్తామని తెలిపారు. అవినీతిరహిత మున్సిపాలిటీలే తమ లక్ష్యమని తెలిపారు. కబ్జాలపై



ఉక్కుపాదం మోపుతామని అన్నారు. యువతకు వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు బీజేపీని చూసి భయపడు తున్నాయని అన్నారు. కేంద్రం తెలంగాణకు ఏమిచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారని, ఏ జిల్లాకు ఎంతిచ్చామో కూడా చెబుతామని అన్నారు. మరి రేవంత్ రెడ్డి ఏమిచ్చారో చెబుతారా అని నిలదీశారు. బీజేపీ కార్యకర్తలపై పోలీసులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ పోలీసులను తమ కార్యకర్తల్లా ఉపయోగించుకుంటోందని అన్నారు.

# భాగ్యనగరానికి మంచి రోజులు!

**పాల్యూషన్ ఫ్రీ సిటీగా హైదరాబాద్**

**ఎలక్ట్రిక్ బస్సులు, ఇతర వాహనాల కొనుగోళ్లకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు**


**రోడ్‌ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై మినహాయింపులు**

**కొత్త ఈవీ కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్న ప్రజలు**

భాగ్యనగరాన్ని కాలుష్య రహితంగా మార్చడానికి ఆర్టీసీ, ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలక్ట్రిక్ బస్సులు, ఇతర వాహనాల కొనుగోళ్లకు ప్రోత్సాహకాలను అందిస్తున్నాయి. అలాగే రాయితీలు కూడా ఇస్తుండటంతో కొనుగోళ్లు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. రోడ్‌ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఫీజులపై మినహాయింపులు ఇస్తున్న కారణంగా ప్రజలు ఎక్కువగా కొత్త ఈవీ కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. అందువల్ల టన్నుల కొద్దీ కర్బన ఉద్గారాలు తగ్గుతున్నాయి. పర్యావరణహిత చర్యలు ఇలాగే కొనసాగితే త్వరలోనే నగరం గ్రీన్‌సిటీగా, అత్యంత నివాసయోగ్యంగా మారనుంది.నగరంలోకి మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు : డీజిల్‌తో నడిచే వాటితో పోలిస్తే ఒక ఎలక్ట్రిక్ బస్సు రోజులో ఒక టన్ను కర్బన ఉద్గారాలను నియంత్రిస్తుంది. పుష్పక్ బస్సులతో కలిపి మొత్తం 385 ఎలక్ట్రిక్ బస్సులు నగరంలో ఉన్నాయి. మరికొద్ది రోజుల్లో మరో 150 ఎలక్ట్రిక్ బస్సులు రానున్న క్రమంలో ఉద్గారాల స్థాయి భారీగా తగ్గనుంది. రెండేళ్లలో మరో 2,500 రోడ్డెక్కించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించడంతో నగరంలో మొత్తం అవే దర్శనమివ్వనున్నాయి. వీటితో పాటు ప్రైవేటు వాహనాలు సైతం రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఈవీలపై జీవితకాల పన్ను మినహాయింపుతో 2 లక్షలకు పైగా ద్విచక్ర వాహనాలు, 30 వేల కార్లు రోడ్డెక్కాయి. డీజిల్, పెట్రోల్ కారుతో పోల్చితే ఎలక్ట్రిక్ కారు రోజులో 38 నుంచి 40 కేజీల కర్బన ఉద్గారాలను నియంత్రిస్తుంది.

**2.5 లక్షల విద్యుత్ వాహనాల నమోదు :** కొంతకాలంగా ఈ రెండు కేటగిరీల వాహన అమ్మకాలు ఊపందుకున్నట్టు ఆటోమొబైల్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల దూకుడు పెరిగేందుకు దోహదమయ్యాయి. ఇంధన ధరలు భారంగా మారుతున్న దృష్ట్యా సామాన్య, మధ్య తరగతి వర్గాలు క్రమంగా పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారుతున్నారు. 6 వేలకు పైగా ఆటోలు, 5 వేలకు పైగా తేలిక పాటి వస్తు రవాణా వాహనాలు వివిధ విభాగాల్లో మొత్తం కలిపి 2.5 లక్షల విద్యుత్ వాహనాలు నమోదయ్యాయి. అందుకు అనుగుణంగా 650 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లు నగరంలో ఏర్పాటయ్యాయి.

**వాయు కాలుష్యం నివారణే లక్ష్యంగా :** నగరంలో వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) తరచూ 100



నుంచి 200 మధ్య నమోదవుతోంది. ఈ నేపథ్యంలో ఈవీలు శబ్ద, వాయు కాలుష్య ఉద్గారాలను తగ్గిస్తాయి. పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారడం వల్ల ఇంధన ఆధారిత కాలుష్యం గణనీయంగా తగ్గి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం లక్ష్యాలు నెరవేరే అవకాశం ఉంది.

**ప్రభుత్వం చేపట్టిన చర్యలు :**

ఐటీ, ఫార్మా కంపెనీలు, విద్యా సంస్థలు కొనుగోలు చేసే వాహనాల్లో 25 నుంచి 30 శాతం ఈవీలే ఉండాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ప్రభుత్వ ఉద్యోగులకు ఈవీల కొనుగోలుపై 20 శాతం రాయితీ కల్పించాలనే అంశం తెరపైకి వచ్చింది.

ప్రభుత్వ విభాగాల్లో కొనుగోలు చేసే వాహనాల్లో 25 నుంచి 50 శాతం ఈవీలు తప్పనిసరి చేయాలని ప్రతిపాదన ఉంది.

ప్రజా రవాణాను మెరుగుపరిచేందుకు పట్టణాభివృద్ధి విభాగం అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు.

తక్కువ మోతాదులో కాలుష్యం నమోదు : ఈవీ వాహనాల కారణంగా శబ్ద, వాయు కాలుష్యాలు తక్కువగా ఉండటంతో ప్రభుత్వం ఇటువంటి నిర్ణయం తీసుకుంది. రోడ్ పన్ను, వాహన రిజిస్ట్రేషన్ ఫీజు 100 శాతం మినహాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో ఈవీ వాహనాల పట్ల ఆదరణ మరింత పెరిగింది. వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ పాలసీని రూపొందించి, ఈ సరికొత్త విధానం అమల్లోకి తెచ్చినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో వెల్లడించారు.

## నాగోల్ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (వార్త సంధ్య):** నాగోల్ డివిజన్ పరిధిలో దాదాపు 78 లక్షలతో రాజ్యలక్ష్మి కాలనీ నందు సీ.సీ.రోడ్డు మరియు రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్.బి బ్లాక్ నందు ఓపెన్ జిమ్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు మరియు స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ గారు పాల్గొన్నారు.అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.గతంలో చిన్నపాటి వర్షానికి పలు కాలనీలు ముంపునకు గురయ్యేవని ప్రస్తుతం బాక్స్ డ్రైన్స్,ట్రంక్ లైన్స్ నిర్మాణల వల్ల ముంపు సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించడం జరిగింది అని అన్నారు.నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఆనంతుల రాజిరెడ్డి,చెరుకు ప్రశాంత్,డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,రంగేశ్వరి,సతీశ్,ఆజాద్,సీతా రాములు,పీ.ఎం.ఆర్. రాజు,శ్యామ్,భాస్కర్ మరియు పలు కాలనీల అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు డివిజన్ పరిధిలోని మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,యువత ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాతవాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిధిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 6 (వార్త సంధ్య):** బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని కాప్రాయి చెరువు కట్ట కింద ఉన్న శాతవాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డి,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,అనిల్ చౌదరి,అధ్యక్షులు నందిరాజు లక్ష్మీ నారాయణ,కోశాధికారి చిరంజీవులు,ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు,కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కోర్టు లో ఏడు క్వాష్ పిటిషన్ దాఖలు.. అంబటి రాంబాబు





**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 06 ( వార్త సంధ్య ) –** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబు మొత్తం ఏడు క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. తనపై వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్లు వేశారు. పట్టాభిపురం, నగరం పాలెం, మంగళగిరి, నల్లపాడు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన కేసులను క్వాష్ చేయాలని అంబటి రాంబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే నల్లపాడు పోలీస్ స్టేషన్ కేసుకు సంబంధించిన క్వాష్ పిటిషన్ విచారణను ఈ నెల 11వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. మంగళగిరి పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో 35(3) దీఎనూ ప్రక్రియను తప్పనిసరిగా అనుసరించాలని మంగళగిరి పోలీసులకు ఈ రోజు ఏపీ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇదే కేసులో అంబటి రాంబాబు పై పిటి వారెంట్ పొందేందుకు మంగళగిరి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన ఐదు కేసులకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉందని న్యాయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ కేసులపై హైకోర్టు తీసుకునే నిర్ణయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..





**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 06 ( వార్త సంధ్య ) –** అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే నిర్వహించబోతున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం చిన్నమండ్యం మండల కేంద్రమైన వండాడి గ్రామ పంచాయతీ లోని తూర్పు పల్లె గ్రామంలో నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యుఎఫ్ ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా విచ్చేసి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటి కెళ్ళి ప్రతి కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక విద్యా ఉద్యోగ తదితర వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారన్నది స్వయంగా వెళ్లి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 2025 నుండి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంబంధించిన ఆర్థిక సామాజిక, విద్య, ఉద్యోగ, వివరాలను ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమాచారం ద్వారా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు యువతకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు..

## సీసీ రోడ్డును ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని

### ఎర్ర చిక్కమ్మ దేవాలయానికి 75 వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే



**వార్త సంధ్య ప్రతినిధి అనంతపురం :** అనంతపురం జిల్లా కుందుర్పి మండలం తెనగల్లు గ్రామంలో నేడు నూతనంగా 99 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులు..సీసీ రోడ్డు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు టీడీపీ నాయకులకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శ్రీ భంభం బాబా ఆశ్రమానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ఎర్ర చిక్కమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేసి గ్రామస్థుల విన్నపం మేరకు ఆలయానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 75 వేల రూపాయలను తన స్వంత నిధులు అందజేశారు..

## క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చన్న - జిల్లా కలెక్టర్

### పలు గ్రామాల్లో పర్యటిస్తూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీలో పాల్గొన్న - నిశాంత్ కుమార్



**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 06 ( వార్త సంధ్య ) –** పట్టాదారు పాసు పుస్తకం లోని క్యూఆర్ కోడ్ ద్వారా భూ యజమాని మరియు భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రమైన కుర్నూతల గ్రామం వెంకట్ రాజు గారి పల్లెల్లో నిర్వహించబడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించ బడుతున్న రెవెన్యూ గ్రామ సభలలో రాష్ట్ర ప్రభుత్వ రాజ ముద్రతో కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రిసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను మరియు వివాదాలను పరిష్కరించగలుగు తామన్నారు. ఈ అధునాతన సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రీ సర్వే నిర్వహించడం జరుగుతుం దన్నారు. అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది, ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలుగుతా మన్నారు. రెవెన్యూ గ్రామ సభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించు కోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పలువురు లబ్ధిదారులతో పట్టాదారు పాసుపుస్తకం లో సరైన వివరాలు నమోదు చేశారా ఏదైనా తప్పులున్నాయా ఆధార్ నెంబరు సరిగా ఉందా వంటి పలు ప్రశ్నలను విచారించారు. సరైన వివరాలను చేర్చారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వెంటనే పరిష్కరించాలని మండల తాసిల్దారును ఆదేశించారు. మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రజల కోసం నిర్వహిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకం లోని క్యూఆర్ కోడ్ ను ఏ విధంగా వినియోగించుకోవాలనే అంశంపై పాసుపుస్తకాలు తీసుకోవడానికి వచ్చిన లబ్ధిదారులకు వివరించారు. ఆధార్ నెంబరు ఫోన్ నెంబరు మరియు ఇతర వివరాల్లో తప్పులుంటే వెంటనే అర్జీ పెట్టుకొని పరిష్కరించు కోవచ్చని సూచించారు..

## దళితుల భూ సమస్యలు పరిష్కరించండి

### కళ్యాణ్ దుర్గం ఆర్డీఓ ను కోరిన సాకే హరి



**వార్త సంధ్య ప్రతినిధి అనంతపురం :** దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు.శుక్రవారం కళ్యాణ దుర్గం ఆర్డీఓ వసంత బాబును దళిత భూ బాధితులతో కలసి సమస్యలు పరిష్కరించాలని సాకేహరి వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలోని మల్లిపల్లి,రాంపురం, చిన్నంపల్లి,మల్లాపురం ,వెంకటాం పల్లి, కూరాకుల పల్లి గ్రామాల దళితుల భూ సమస్యలు ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోక పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బాధితులు తహసీల్దార్,ఆర్డిఓ,జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.అధికారులు మాత్రం కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఏళ్ల తరబడి కాలయాపనతో కబ్జాదారులు దర్జాగా భూములు ఆక్రమించుకుంటూ బాధితులు భయపెట్టడం జరుగుతోందన్నారు.సాగులో ఉంటే ఆన్ లైన్ తొలగిస్తారు. రికార్డుల్లో ఉంటే సాగులోకి రానికుండా దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా దళిత భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి మార్గం చూపాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప.మరియు కంబదూరు,కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్. మల్లీపల్లి మధు.నాయకులు ఎనుముల మల్లేష్.మాధవ.రామ్ మోహన్.నాగభూషణ.భూ బాధితులు గౌరమ్మ, మల్లికార్జున.వన్నూర్ స్వామి.చెన్నప్ప.వెంకటేష్.అంజినమ్మ.లక్ష్మీదేవి.సులోచన తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత రాయుడు అకాల మరణం బాధాకరం

### - మాజీ ఎంపీ తలారి రంగయ్య



**వార్త సంధ్య ప్రతినిధి అనంతపురం :** కుందుర్పి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన ఎస్. హనుమంత రాయుడు చిన్న వయసులోనే మృతి చెందడం అత్యంత బాధాకరమని అనంతపురం మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైయస్సార్సీపి సమన్వయకర్త తలారి రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే యర్రగుంట గ్రామానికి చేరుకున్న ఆయన, హనుమంత రాయుడు భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాయుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చిన రంగయ్య.. “ఈ క్లిష్ట సమయంలో హనుమంత రాయుడు కుటుంబానికి నేను ఎల్లవేళలా అండగా ఉంటాను“ అని భరోసా ఇచ్చారు. ఈ నివాళులర్పించిన వారిలో వైయస్సార్సీపి స్థానిక సీనియర్ నాయకులు, వివిధ మండలాల కన్వీనర్లు, ఎంపీపీలు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## బోర్ డ్రిల్లింగ్ ప్రమాదం.. రైతు దుర్మరణం





**వార్త, సంధ్య ప్రతినిధి అనంతపురం :** బ్రహ్మసముద్రం మండలంలోని బైరసముద్రం గ్రామంలో పెను విషాదం చోటుచేసుకుంది. గురువారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ఒక రైతు తన పొలంలో బోర్ డ్రిల్లింగ్ పనులు చేపట్టాడు. ఆ సమయంలో అక్కడే నిలబడి చూస్తున్న అంజప్ప అనే రైతు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. బోర్ డ్రిల్లింగ్ యంత్రం ఆపరేటర్లు పైపును మార్చుతున్న సమయంలో అంజప్ప బోరు పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలిస్తుండగా, డ్రిల్లింగ్‌కు ఉపయోగిస్తున్న భారీ పైపు అతనిపై పడింది. ఈ ఘటనలో అంజప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న బ్రహ్మసముద్రం మండలం పరిధి పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. ఈ ప్రమాదంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

## టీటీడీ నూతన ఈవో గా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు స్వీకరణ..





**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 06 ( వార్త సంధ్య ) – :** తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న సందర్భంగా రంగనాయకుల మండపంలో రవిచంద్ర పండితులు ఆశీర్వచనం అందజేశారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. టీటీడీలో పనిచేస్తున్న సీనియర్ అధికారులు, అర్చకులు, భక్తుల సలహాలతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, భక్తుల మనోభావాలు దెబ్బతిన కుండా పని చేస్తానని తెలిపారు. ఒక సాధారణ భక్తుడిగా స్వామివారి భక్తులకు సేవ చేసే అవకాశం లభించడంపై ఆనందం వ్యక్తం చేశారు. టీటీడీ పాలక మండలి, అనుభవజ్ఞుల మార్గనిర్దేశం, ఉద్యోగుల సహకా రంతో భక్తులకు మరింత మెరుగైన సదుపాయాలు, సేవలు అందించేందుకు కృషి చేస్తానని, స్వామి వారి కృపతో ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయని ముద్దాడ రవిచంద్ర పేర్కొన్నారు.

## సమ్మె సైరన్ సెగ ఢిల్లీ పెద్దలకు తగలాలి..

### జేఏసీ నాయకులు పిలుపు.




**టేకులపల్లి ప్రతినిధి ,ఫిబ్రవరి 6 (వార్త సంధ్య):** కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మె సైరన్ సెగ ఢిల్లీ పెద్దలకు తగలాలని టేకులపల్లి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు.డి ప్రసాద్ కడుదల వీరన్న జరుపుల సుందర్ అన్నారు శుక్రవారం టేకులపల్లి లో మూడు బిచ్చు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడి సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘటిత అసంఘటిత రంగా కార్మిక వర్గం సంగటితమై ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాడాలని పిలుపునిచ్చారు కార్మిక వర్గంపై పెను ప్రమాదంగా ముంచుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ ల అమలును తీవ్రంగా ఖండించి ఉద్యమించాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 450 కోడలను వ్యవసాయ నూతన చట్టాలను అమలు చేయమని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు బోడా మంచ దేగటి క్రాంతి కుమార్ కానుగుల వెంకన్న శోభన్ జంపన్న నాను కత్తుల ఎర్రయ్య బింగి గోవర్ధన్ భాస్కర్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ,(ఐ ఎఫ్ టి యు)కార్యదర్శి ఈసం మహేష్ మదార్ తదితరులు పాల్గొన్నారు

## రేచపల్లి రైతుల బాధలు పట్టించుకోరు

### అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు కోసం సర్పంచ్ బాస మహేష్ విజ్ఞప్తి



**వార్త సంధ్య సారంగాపూర్ మండల :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని ఉమ్మడి రేచపల్లి గ్రామంలో తక్షణమే అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ బాస మహేష్ జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించారని తెలిపారు. నాలుగు గ్రామపంచాయతీలతో కూడిన ఉమ్మడి రేచపల్లిలో 10 వేల మందికి పైగా జనాభా, 5 వేల ఎకరాలకు మించిన సాగుభూములు ఉన్నప్పటికీ, ఇప్పటికీ కనీస వ్యవసాయ మౌలిక సదుపాయాలు లేకపోవడం దురదృష్టకరమని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సకాలంలో అందకపోవడం, సాంకేతిక మార్గదర్శక లోపం, వ్యవసాయ యంత్రాల కొరత కారణంగా రైతులు అధిక ఖర్చులు భరించి అప్పుల పాలవుతున్నారని తెలిపారు. రేచపల్లిలో అగ్రికల్చర్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఒకే కేంద్రంలో అన్ని వ్యవసాయ ఇన్‌పుట్స్, శిక్షణ, యంత్రాలు, మార్కెటింగ్ సదుపాయాలు లభించి రైతుల ఆదాయం పెరుగుతుందని మహేష్ అన్నారు. రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని రేచపల్లిని అగ్రికల్చర్ క్లస్టర్‌గా ప్రకటించి తక్షణ చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ శాఖను సర్పంచ్ బాస మహేష్ కోరానని తెలిపారు.

## బడిబాటతో భవిష్యత్ బాట

### తిరువూరు సుందరయ్య కాలనీలో ఇంటింటి ప్రచారం ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన




**తిరువూరు ఫిబ్రవరి 06 (వార్తసంధ్య) :** యన్ టీ ఆర్ జిల్లా తిరువూరు బడిబాట కార్యక్రమంలో భాగంగా తిరువూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సుందరయ్య కాలనీలో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వెంపాటి అబ్రహాం మణిరత్నం, విసన్నపేట ఎంఈఓ శంకర్రావు, తిరువూరు ఉప విద్యాశాఖ అధికారి శ్యామసుందర్రావు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు వి. సిద్ధూ, చెన్నారావు, అజయ్, రమేష్, నాగేశ్వరరావు, ఏసుపాదం తదితరులు కాలనీలో వీధి వీధికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పిస్తే చదువు పూర్తిగా ఉచితంగా లభించడమే కాకుండా పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటి పథకాల వల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని వివరించారు. అలాగే ప్రభుత్వ విద్యా పథకాల ప్రయోజనాలను విపులంగా వివరిస్తూ, తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇద్దరు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సురక్షిత వాతావరణం ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకత అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగిందని, బడిబాట కార్యక్రమం విద్యార్థుల నమోదు పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



## ఆ మూడు పంచాయతీల్లో అక్రమాలపై విచారణ

### దోచింది13 కోట్లు ! తేల్చింది కోటిన్నరే !!



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 వార్త సంధ్య :** రామవరప్పాడు, పెనుగంచిప్రోలు ,ముత్యాల పంచాయతీల్లో జరిగిన అక్రమాలపై ప్రాథమిక విచారణ నివేదిక ఉన్నతాధి కారులకు చేరింది. మూడు పంచా యతీల్లో రూ.13 కోట్ల మేర స్వాహాపై ఆధారా లతో. ఫిర్యాదులు వెల్లువెత్తినా...కేవలం రూ.1.5 కోట్ల మేరకే అవినీతి జరిగిందని తేల్చేశారు.బాధ్యులు అయిన సర్పంచులు, కార్యదర్శులకు నోటీసులు ఇస్తామనీ.. అక్రమాలను బట్టి చెక్ పవర్ రద్దు,సస్పెండ్, సొమ్ము రికవరీ చేస్తామంటున్నారు.పన్నులు మింగేసి,నిధులు బొక్కేసి.మూడు పంచాయతీల్లో వసూలు చేసిన ఇంటి పన్నులను పంచాయితీ ఖాతాలో జమ చేయకుండా మింగేశారు. అభివృద్ధి పనుల కోసం నిధులు గుత్తేదారులకు ఏజెన్సీలకు చెల్లించినట్లు చూపిస్తున్నా,క్షేత్రంలో పనులు జరగ లేదు. కొన్ని పనుల విషయాలలో మంజూరీ చేసిన నిధులకు చేసిన పనులకు చాలా తేడాలు ఉన్నాయి.పెనుగంచిప్రోలు పంచాయతీలో 30 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉండగా.వీరిలోనే 16 మందిని హరిత రాయ బారులుగా నియమించారు. హరిత రాయబారులకు నెలకు రూ.6 వేలు చొప్పున రూ.96వేలు చెల్లించాల్సి ఉండగా పైసాఇవ్వకుండా రూ. లక్షల్లో దోచేశారు.2014-19 తెదేపా పాలనలో జరిగిన అభివృద్ధి పనులు వైకాపా పాలనలో చేసినట్లు15వ ఆర్థిక సంఘం నిధులు దోచేశారు.కొండను తవ్వి. ఎలుకను పట్టి.మూడు పంచాయతీల్లో రూ.13 కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని పలువురుఆధారాలు ఇచ్చారు.రామవరప్పాడు పంచాయతీలోనే రూ.4కోట్లకుపైగా అక్రమాలను గుర్తించినట్లు కొందరు అధికారులు బాహాటంగానే చెప్పారు. తాజాగా మూడు పంచాయతీ లపై వచ్చిన ప్రాథమిక నివేదికలో మాత్రం అక్రమాలు రూ.1.5 కోట్లు అని తేల్చేయడం గమనార్హం. అక్రమాలను కప్పిపుచ్చేలా విచారణ సాగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# జననేతకు జన నీరాజనం..

**- జన జాతరను తలపించిన ఇబ్రహీంపట్నం..**

**- ఇసుకేస్తే రాలనంత జనం..**

**- జయహో జగన్ అంటూ ఉవ్వెత్తున కేకలు..**

**- జగన్ కాన్వాయ్ వెంట పరుగులే పరుగులు..**

**- కూటమి ప్రభుత్వంలో అరాచక పాలన..**



**అన్నమయ్య జిల్లా ప్రతినిధి - ఫిబ్రవరి 06 ( వార్త సంధ్య ) - :** వైయస్ఆర్‌సీపీ శ్రేణులపై వరుసగా టీడీపీ గూండాలు చేస్తున్న దాడులను ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడి బండ బూతులు తిడుతూ టీడీపీ గూండాలు చేసిన విధ్వంసం, అలాగే మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ వైయస్ జగన్ మండిపడ్డారు. శుక్రవారం జోగి రమేష్ ఇంట్లో దాడి జరిగిన ప్రాంతాన్ని వైయస్ జగన్ విచ్చేసి పరిశీలించారు. ఆపై కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి జోగి రమేష్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం జోగి రమేష్ తో కలిసి వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. 'అంబటి రాంబాబు ఇంట్లో కొనసాగించిన జంగిల్ రాజ్ పరంపరను జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ధ్వజమెత్తారు. 'గుంటూరులో అంబటి రాంబాబు ఇంటిని ఇక్కడ జోగి రమేష్ ఇంటిని విధ్వంసం చేశారు.

అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డి ఇంటిని కొల్లగొట్టారు. జోగి రమేష్ ఇంట్లో ఉన్నా కూడా భయభ్రాంతులకు గురి చేశారు. వాళ్ల కుటుంబ సభ్యులను చంపేందుకు కుట్రపన్నారని వైయస్ జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. పక్కనున్న అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. ఆయన కారును ధ్వంసం చేశారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను సేమ్ టు సేమ్ జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని వైయస్ జగన్ ఆరోపించారు.

### రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం...

చంద్రబాబు అబద్ధాలను సీబీఐయే తేటతెల్లం చేసింది. తిరుమల లడ్డూలో ఎటువంటి కల్తీ జరగలేదని సీబీఐ స్పష్టం చేసింది. జంతువుల కొవ్వు కానీ, గొడ్డు మాంసం కానీ ఎటువంటి పంది కొవ్వు కలపలేదని సీబీఐ రిపోర్ట్‌లో పేర్కొంది. శ్రీ వెంకటేశ్వరస్వామిని అగౌరపరిచిన, అవమానపరిచిన వ్యక్తి చంద్రబాబు. ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వంటూ విష ప్రచారం చేశారు.

చంద్రబాబు నిస్సిగ్గుగా అబద్ధాలు ఆడుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా చంద్రబాబు హయాంలో సేకరించిన నమూనాలను కేంద్ర సంస్థలైన ఎన్డీడీబీకి, ఎన్డీఆర్ఐకి పంపింది. ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పాయి. సీబీఐ ఇంకొకటి కూడా చెప్పింది. టీటీడీ చైర్మన్‌లుగా పని చేసిన తమ నేతలు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలు సమయంలో ఎటువంటి తప్పు జరగలేదని సీబీఐ క్లీన్‌చిట్ కూడా ఇచ్చింది. సీబీఐ ఇచ్చిన చార్జ్‌షీట్‌లో పేజ్ నం 62లో వాళ్లు మెన్షన్ చేసిందేమిటంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జూలైలో టీటీడీ వాళ్లు నాలుగు ట్యాంకర్లు రిజెక్ట్ చేశారు. అవే ట్యాంకర్లను దొడ్డిదారిని మళ్లీ టీటీడీకి రప్పించి, వాటినే వాడారని సీబీఐ చెప్పింది. మరి ఇప్పుడు పాపం చేసిందెవరనేది చంద్రబాబును ప్రశ్నిస్తున్నా. కూటమి నేతల్ని కూడా ప్రశ్నిస్తున్న. తప్పెవరు చేశారు. పాపం ఎవరు చేశారని జంతువుల కొవ్వు ఉందని గొడ్డుమాంసం ఉందని ఏ ల్యాబ్ రిపోర్ట్‌లు చెప్పాయి. ఎవరూ చెప్పలేదు. అది చంద్రబాబు సృష్టేనని తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబే ఆరోపణలు సృష్టించారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు..

## బిఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి చీకోడ్ గ్రామ 6వ వార్డు మెంబర్ మహమ్మద్ సాదిక్ చేరిక



**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 06( వార్త సంధ్య) సిద్దిపేట జిల్లా :** దుబ్బాక మండలం చీకోడ్ గ్రామ 6వ వార్డు మెంబర్ మహమ్మద్ సాదిక్ గారు బీఆర్ఎస్ పార్టీని వీడి,ఈరోజు దుబ్బాక మండలం చికోడ్ గ్రామ సర్పంచ్ కొమిరె నరేష్, దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగరం బాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సోమాజిగూడ కార్పొరేటర్ శ్రీనివాస్ యాదవ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, ఘనంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,పేదల, మధ్యతరగతి ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్ మొతౌజి వెంకటాచారి, వార్డు మెంబర్ డీజే రాజు, కమ్మరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు

**దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరు పాల్గొనండి**

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజి**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 వార్త సంధ్య :** జగ్గయ్యపేట సిపిఐ పార్టీ,ఎఐటియుసి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ ది:12/02/2026 వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పిల్లలమర్రి భవన్ లో వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ,ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శులు అంబోజి శివాజి,పోతుపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ,రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి.కనీస వేతనం రూ. 30 వేలు చెల్లించాలి.అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన పథకం, వీఓఏ, ఆర్పీ తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.ముఠా, ఆటో, బిల్డింగ్, తోపుడుబళ్లు, గిగ్ వర్కర్స్ మొదలు అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్తో కూడిన సమగ్ర చట్టం చేయాలి.విద్యుత్ సవరణ, విత్తనాల సవరణ బిల్లులను రద్దు చేయాలి.రైతు పంటలకు గిట్టుబాటు ధర, కౌలు రైతులకుగుర్తింపుకార్డులు, రుణాలివ్వాలి. ఉపాధిహామీ పథకంలో మార్పులను రద్దు చేయాలి. పట్టణ ప్రాంతాల్లో నూ అమలు చేయాలి. 200 రోజులు పని కల్పించాలి.సీపీఎస్ రద్దు - పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈపీఎఫ్ కనీస పెన్షన్ రూ. 9 వేలు ఇవ్వాలి.కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్,టైమ్ స్కేల్ తదితర ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్లతో దేశ వ్యాప్త సమ్మె జరుగుతుందన్నారు.ఈ దేశ వ్యాప్త సమ్మెలో ఎఐటియుసి సంఘంతో పాటు 13 సంఘాలు మద్దతుతో సమ్మె జరుగు తుందన్నారు. ఈ సమ్మెలో ప్రభుత్వ,ప్రైవేటు మరియు ఇండస్ట్రీయలో, సంఘటిత, అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరు పాల్గొన్ని, సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు,సిపిఐ మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు,మండల జాయింట్ సెక్రటరీ షేక్ కరీం,సీనియర్ నాయకులు బోగ్యం నాగులు,నంబూరి చలపతిరావు,షేక్ మీరా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ చిట్యాల మల్లయ్య, కార్పెంటర్ వర్క్స్ బాణాల శ్రీనివాసరావు, మున్సిపల్ వర్కర్స్ బి మస్తాన్,కె విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరువూరు నియోజకవర్గంలో ఉద్రిక్తత జగనన్న పర్యటనకు వెళ్లకుండా ప్రజలను అడ్డుకున్నారని ఆరోపణలు





**తిరువూరు ఫిబ్రవరి 06 (వార్తసంధ్య) :** యన్ టీ ఆర్ జిల్లా తిరువూరు జననేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటనకు వెళ్లేందుకు ప్రయత్నించిన తిరువూరు నియోజకవర్గ ప్రజలను పోలీసులు అడ్డుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఏ కొండూరు పరిధిలో పోలీసులు శక్తికి మించిన చర్యలకు పాల్పడ్డారని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విజయవాడకు వెళ్లేందుకు సిద్ధమైన వాహనాలను పోలీసులు ఆపివేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా గౌరవ ఎస్ఐను ప్రశ్నించగా, "ఎవరినీ పంపవద్దని మాకు ఆదేశాలు ఉన్నాయి" అంటూ వాహనాలను నిలిపివేశారని పార్టీ నేతలు ఆరోపించారు. ప్రజలకు ఉన్న స్వేచ్ఛను, హక్కులను కాలరాసేలా ఈ చర్యలు ఉన్నాయని వారు విమర్శించారు.ఇదే సమయంలో గతంలో అంబటి రాంబాబు, జోగి రమేష్ నివాసాలపై టీడీపీ మూకలు ఏడు నుంచి ఎనిమిది గంటలపాటు దాడులు చేసిన సందర్భంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో పోలీసులు ఎందుకు స్పందించలేదని నిలదీశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం శాశ్వతమనే భ్రమలో కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారని, కానీ 2029లో మళ్లీ అధికారంలోకి రానుంది జగనన్న ప్రభుత్వమేనని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. అత్యుత్సాహం ప్రదర్శించిన ప్రతి ఒక్కరినీ గమనిస్తున్నామని, నేడు కాకపోతే రేపైనా వివరణ ఇవ్వక తప్పదని హెచ్చరించారు. ఈ ఘటనలకు సంబంధించిన అన్ని వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తున్నామని, భవిష్యత్తులో చట్టపరమైన చర్యలకు ఇదే ఆధారమవుతుందని వైఎస్సార్‌సీపీ వర్గాలు స్పష్టం చేశాయి. ఈ పరిణామాలతో తిరువూరు నియోజకవర్గ రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.ం

## యూనియన్ అధ్యక్షుడి పేరుతో మోసం చేస్తున్న బిగ్ టీవీ జర్నలిస్ట్ ఏచూరి శివకు లీగల్ నోటీస్



**ఎన్టీఆర్,జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06, (వార్తసంధ్య) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అనుబంధ సంఘం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ అధ్యక్షుడు గా ఏచూరి శివ చేసిన మోసపూరిత ప్రకటనపై చట్ట ప్రకారం చర్యలు కోసం ఎన్టీఆర్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి కట్టా గురవయ్య సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు ద్వారా లీగల్ నోటీసు జారీ చేశారు . రాష్ట్రంలో ఇప్పటికే ప్రింట్ మీడియాకు సంబంధించిన రాష్ట్ర కమిటీ విషయంపై ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్లో అధ్యక్షులు ఐ వి సుబ్బారావు ప్రధాన కార్యదర్శి కె జయరాజు తదితరులపై కేసు నమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్టు జయరాజును ప్రింట్ మీడియా రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శిగా చేయడం కూడా నిబంధనలకు విరుద్ధం.తిరిగి మరలా వారి సాధ్యంలోనే గత ఏడాది నవంబర్ మాసంలో రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా బిగ్ టీవీ లో పనిచేస్తున్న జర్నలిస్ట్ ఏచూరి శివ, మరికొందరిని కమిటీ సభ్యులుగా నియామకం చేయటం జరిగిందని వారు మీడియాకు ప్రకటన చేశారు . దీనిపై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కూడా విచారణ చేస్తుంది . యూనియన్ సభ్యులుగా ఉన్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా దొంగ చాటుగా నూతన కమిటీని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం ద్వారా పైరవీలు అలాగే ప్రైవేటు వ్యక్తుల నుండి విరాళాల కోసమే ముఠాగా ఏర్పడటం జరిగిందని, మిగతా జర్నలిస్టు సభ్యులను మోసం చేసిన విషయం తెలిసి కూడా బిగ్ టీవి ఇతర సభ్యుల మీడియా యాజమాన్యాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. అక్రమార్గంలో వచ్చిన కమిటీ రద్దుచేసి నిబంధనల ప్రకారం కొత్తగా ఎన్నికలను నిర్వహించాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లీగల్ నోటీసులో బిగ్ టీవీ జర్నలిస్ట్ ఏచూరి శివ. వారి మీడియా సంస్థ యాజమాన్యంతో పాటు పలువురికి తెలియజేశారు.

## ముమ్మాటికి కెసిఆర్ జాతిపితనే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు..**





**చేవెళ్ల, జనవరి 6, ( వార్త సంధ్య ):** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపును లక్ష్యంగా చేసుకుని చేవెళ్ల టౌన్ లో ఆమె ఇంటింటి ప్రచారం రోడ్ షో నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మాట్లాడారు ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. చేవెళ్లలో ఎవరిని అడిగినా మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె తెలిపారు రైతు బంధు, ఇంటింటికి తాగునీరు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పేదల పెద్ద కొడుకులా పింఛన్లను రూ.200 నుంచి రూ.2,000కు పెంచిన విషయాన్ని కూడా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ పాలన స్వర్ణయుగంలా సాగిందని, ఆ పాలనలో ప్రజలకు భద్రత ఉండేదని ఆమె వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రజాపాలన ప్రజాకంతక పాలనగా మారిందని విమర్శించారు. ఈ రాష్టానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని అన్నారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నిస్తున్నా, ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారని స్పష్టం చేశారు. తమ స్కాంలను ప్రజలు మర్చిపోవాలనే ఉద్దేశంతో కేసీఆర్‌ను దూషిస్తూ తిరుగుతున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణలు చేశారు. ఇట్టి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ హాస్పిటల్ డవలప్మెంట్ సొసైటీ సమావేశంలో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు కీలక సూచనలు




**తిరువూరు ఫిబ్రవరి 06 ( వార్తసంధ్య) :** తెలుగువార్త జిల్లా రిపోర్టర్ తిరువూరు ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డవలప్మెంట్ సొసైటీ (ఎఱూ) సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై, ఆసుపత్రి అభివృద్ధి, రోగులకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూడ ప్రభుత్వ ఆసుపత్రి అనేది పేద ప్రజలకు ప్రధాన ఆశ్రయం అని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమిష్టిగా బాధ్యత వహించాలని సూచించారు. ముఖ్యంగా అత్యవసర విభాగం, ప్రసూతి సేవలు, ఔషధాల లభ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

సమావేశంలో పాల్గొన్న హాస్పిటల్ డైరెక్టర్ ఆకుల దుర్గాప్రసాద్, ఆసుపత్రిలో ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది అవసరాలపై ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి చేపట్టాల్సిన చర్యలపై తన అభిప్రాయాలను తెలియజేశారు. డాక్టర్ భానుతేజ మాట్లాడుతూ, రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు పరికరాలు, బెడ్లు, సిబ్బంది అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సిబ్బంది కూడా పాల్గొని, రోజువారీగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చివరగా, ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను త్వరితగతిన ప్రభుత్వానికి పంపించి, మంజూరు సాధించేలా కృషి చేస్తామని కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# మార్చి నాటికి విజయవాడ బైపాస్ నిర్మాణం పూర్తి

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**

**చినఆవుటపల్లి-గొల్లపూడి మధ్య 30 కిలోమీటర్ల మేర**

**ఆరు లైన్లుగా విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణం**

**ఇప్పటివరకు 29.57 కిలోమీటర్లు పూర్తయినట్లు వెల్లడి**



నేషనల్ హైవే-16లోని విజయవాడ-గుండుగొలను సెక్షన్‌లో భాగంగా చినఆవుటపల్లి-గొల్లపూడి మధ్య 30 కిలోమీటర్ల మేర తలపెట్టిన 6 లైన్ల విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. గురువారం (05-02-26) లోక్‌సభలో జనసేన ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు ఈమేరకు ఆయన సమాధానం ఇచ్చారు.

**మార్చి కల్లా పూర్తి చేయాలని లక్ష్యం :** ఆరు వరుసల విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని రూ.1,148.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టారు. ఈ రహదారి పనులను 2021 ఫిబ్రవరి 18 నుంచి మొదలు అయ్యాయని తెలిపారు. ఇప్పటి వరకు 29.57 కిలోమీటర్లు పూర్తి అయినట్లు వెల్లడించారు. మిగిలిన 0.43 కి.మీ. పనులను మార్చి 31 కల్లా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

**డిస్కంల నష్టాలు రూ.29 వేల కోట్లు :** ఏపీలోని 3 డిస్కంలకు 2025 మార్చి 31 నాటికి రూ.29,420 కోట్ల నష్టాలు ఉన్నట్లు కేంద్ర విద్యుత్తుశాఖ సహాయమంత్రి శ్రీపాద యశోనాయక్ తెలిపారు. అప్పటికి డిస్కంల అప్పులు రూ.77,583 కోట్ల మేర ఉన్నట్లు చెప్పారు. లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు ఈ మేరకు ఆయన సమాధానం ఇచ్చారు.

**దేశవ్యాప్తంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు :** రాష్ట్రంలోని డిస్కంల సగటు సరఫరా, వాణిజ్య నష్టాలు 7.87 శాతం ఉన్నట్లు చెప్పారు. 2021 జులైలో రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (=ఋూ)ని ప్రారంభించారు. దీన్ని అనుసరించి 28 రాష్ట్రాల్లోని 45 డిస్కంలకు స్మార్ట్ మీటరింగ్ పనులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది జనవరి 1 నాటికి దేశ వ్యాప్తంగా 4.19 కోట్ల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏపీలో 56,08,846 మీటర్లకు గాను 22,88,414 మీటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

**1,629 బస్సు ప్రమాదాలు :** రాష్ట్రంలో 2020-2024 మధ్య కాలంలో 1,629 బస్సు ప్రమాదాలు జరిగినట్లు కేంద్ర రహదారి, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రైవేట్ బస్సు ప్రమాదాల పై ఏలూరు లోక్‌సభ సభ్యుడు పుట్టా మహేష్‌కుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులు ఇచ్చారు. ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా 58,987 ప్రమాదాలు జరిగినట్లు చెప్పారు.ఏపీలో గత 6 ఏళ్లలో 3,443 కిలోమీటర్ల నేషనల్ హైవేల నిర్మాణం జరిగిందని మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్రంలో కొత్తగా 34 టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఇదిలా ఉండగా మరోవైపు జాతీయ రహదారి విస్తరణ మొదట ప్రతిపాదనల ప్రకారం మల్కాపురం నుంచి విజయవాడ శివారులోని గొల్లపూడి దగ్గర పశ్చిమ బైపాస్ వరకు ఇప్పుడు ఉన్న 226 కిలోమీటర్లు 4 లైన్ల నుంచి 6 లైన్లుగా విస్తరించాలి. దీనికి రూ.8 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి, డీపీఆర్ సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గొల్లపూడి వరకు కాకుండా అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించే ప్రతిపాదనను హైవే అథారిటీ అధికారులు లేవనెత్తారు. దీంతో విస్తరణ 226 కిలో మీటర్ల నుంచి 198 కి.మీ. తగ్గిపోయింది. ఈ ఆలోచనను ఎంపీ శివనాథ్ తీవ్రంగా వ్యతిరేకించి, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. సీఎం సైతం గొల్లపూడి వరకు 6 లైన్లు చేయాలని కేంద్రమంత్రికి లేఖ రాశారు. ఫలితంగా ప్రస్తుతం ఈ రహదారి విస్తరణకు సాకారమైంది.

# పాఠశాలల్లో ఆర్టీఈ ప్రవేశాలకు గ్రీన్‌సిగ్నల్

**ఫిబ్రవరి 20వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం కోటా సీట్ల**

**ప్రవేశాల షెడ్యూల్ విడుదల**

**వెబ్‌సైట్ ద్వారా లేదా గ్రామ, వార్డు**

**సచివాలయాలు, సంబంధిత పాఠశాల నుంచి**

**దరఖాస్తులు సమర్పణ**



విద్యా హక్కు చట్టం కింద 2026-27 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం కోటా సీట్ల ప్రవేశాలకు సమగ్ర శిక్షా అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు షెడ్యూల్ విడుదల చేశారు. ఒకటో తరగతిలో ప్రవేశానికి ఈనెల 20 నుంచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి వెబ్‌సైట్ ద్వారాగాని, గ్రామ, వార్డు సచివాలయాలు, మండల విద్యా వనరుల కేంద్రం, సంబంధిత పాఠశాల నుంచి దరఖాస్తులు సమర్పించవచ్చు. సందేహాలుంటే టోల్‌ఫ్రీ నంబరు 18004258599 ద్వారా సంప్రదించవచ్చు.ప్రస్తుత చిరునామా ధ్రువీకరణకు తల్లిదండ్రుల ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు, భూమి హక్కుల పత్రం, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, విద్యుత్తు బిల్లు, అద్దె ఒప్పంద కాపీని ప్రామాణికంగా తీసుకుంటారు. పిల్లల వయసు ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, ఐబీ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 ఏప్రిల్ 2 నుంచి 2021 మార్చి 31లోపు జన్మించి, ఐదేళ్ల వయసు నిండిన ఉండాలి. రాష్ట్ర సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 జూన్ 2 నుంచి 2021 మే 31 మధ్య జన్మించి ఉండాలి. ప్రవేశాలకు శుక్రవారం ప్రకటన విడుదల చేస్తారు.

**దరఖాస్తు, ఇతర సంబంధిత వివరాలు**

ఈ నెల 7 నుంచి 16 వరకు ప్రైవేటు పాఠశాలలు వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థుల ఆన్‌లైన్ వివరాల నమోదు

మార్చి 17న గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా ప్రవేశాలకు విద్యార్థుల అర్హత నిర్ధరణ

ఫిబ్రవరి 25న మొదటి విడత సీట్ల కేటాయింపు

మార్చి 6 నుంచి ఏప్రిల్ 7 వరకు ప్రవేశాల ధ్రువీకరణ

ఏప్రిల్ 12న రెండో విడత సీట్ల కేటాయింపు

ఏప్రిల్ 13 నుంచి 23 వరకు పాఠశాలల ద్వారా విద్యార్థుల ప్రవేశాల ధ్రువీకరణ

గతంలో ఉన్న సమాచారం: చాలామంది పేద విద్యార్థులు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు చెల్లించి చదువుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు ప్రభుత్వం విద్యా హక్కు చట్టాన్ని అమలు చేస్తోంది. దీని ప్రకారం యాజమాన్యాలు 25 శాతం సీట్లను పేద విద్యార్థులకే కేటాయించాలి. ఆర్టీఈ కింద ఒకటో తరగతిలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు పదో తరగతి వరకు ఉచిత విద్యను అందించాలి. కర్నూలు జిల్లాలో ఆర్టీఈ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. విద్య రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. ఆర్టికల్ 21ఏ ప్రకారం 6 నుంచి 14 ఏళ్ల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అందించాలని రాజ్యాంగం చెబుతోంది.విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ప్రైవేట్ విద్యాసంస్థలు లెక్క చేయడం లేదు. కర్నూలు జిల్లాకు 2250 సీట్లను కేటాయిస్తూ గత నెల నోటిఫికేషన్ విడుదల చేశారు. మొదటి జాబితాలో 1150, రెండో జాబితాలో 1050 సీట్లను భర్తీ చేయాలి. ఫస్ట్ లిస్ట్‌లో నమోదు చేసుకున్న విద్యార్థుల్లో అర్హులైన వారు ఉన్నప్పటికీ వారికి ప్రైవేట్ విద్యాసంస్థలు సీట్లు ఇవ్వకుండా ముప్పతిప్పలు పెడుతున్నాయి. అడ్మిషన్ల కోసం అధికారులు, పాఠశాలల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం లేకుండా పోతోందని తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరో విచిత్రం ఏంటంటే ఫస్ట్ లిస్ట్‌లో సీట్ల సమస్య పరిష్కారం కాకుండానే రెండో జాబితా విడుదల చేశారు. అధికారులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కుమ్మక్కై పిల్లలకు సీట్లు ఇవ్వకుండా చదువును దూరం చేస్తున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సీట్లను ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నాయి.

# పేర్ల అక్షరాల్లో స్వల్ప మార్పులు

**విద్యార్థుల అపార్ నమోదుకు అడ్డంకి**

**విద్యార్థులకు అపార్ గుర్తింపు కార్డు**

**విద్యార్థులపేర్లు అక్షరాల్లో స్వల్ప మార్పులతో కష్టాలు**

**ప్రభుత్వ పాఠశాలల్లో వెలుగు చూస్తున్న లోపాలు**

**మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక అడ్డంకులు**




కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన పవన్ అనే ఏడో తరగతి విద్యార్థి ఉదంతం జిల్లాలోని అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ రిజిస్ట్రీ) నమోదు లోపాలకు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రైవేట్ పాఠశాలలో ప్రవేశం సమయంలో విద్యార్థి పేరును 'పవన్'గా నమోదు చేయగా, ఆధార్ కార్డులో మాత్రం 'పవిన్'గా ఉంది. పేరు సవరణ కోసం ఆధార్‌లో దరఖాస్తు చేసినప్పటికీ, అదే సమయంలో పాఠశాల రికార్డుల్లో పుట్టిన తేదీ నమోదు లోపాలు వెలుగు చూశాయి. ఆధార్, వాస్తవ జనన వివరాల మధ్య తేడా రావడంతో అపార్ నమోదు ప్రయత్నం విఫలమైంది. పలుమార్లు అధికారులను ఆశ్రయించినా పరిష్కారం లభించకపోవడంతో విద్యార్థి కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు.

**అపార్ ఎందుకు కీలకమంటే? :** అపార్ అనేది ప్రతి విద్యార్థికి జారీ చేసే 12 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య. కేంద్ర ప్రభుత్వం 'వన్ నేషన్.. వన్ స్టూడెంట్' అనే విధానంలో భాగంగా ఈ డిజిటల్ ఐడీని ప్రవేశపెట్టింది. పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకూ విద్యార్థి విద్యా ప్రయాణానికి సంబంధించిన అన్ని వివరాలు అపార్ ద్వారా ఆన్‌లైన్‌లో భద్రపరచబడతాయి. వ్యక్తికి ఆధార్ ఎంత ముఖ్యమో, విద్యార్థికి అపార్ అంతే కీలకం. ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు మారేటప్పుడు, ఉన్నత విద్యలో ప్రవేశాల సమయంలో అపార్ ద్వారా ప్రక్రియ సులభమవుతుంది.

**నమోదు విధానం ఎలా ఉంటుంది? :** అపార్ నమోదు కోసం విద్యార్థి పేరు, ఆధార్ నంబరు, తల్లిదండ్రుల చరవాణి నంబరు, జనన తేదీ వంటి వివరాలను అపార్ పోర్టల్‌లో నమోదు చేస్తారు. సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం అపార్ ఐడీ జారీ అవుతుంది. అయితే, ఈ ప్రక్రియలో చిన్నపాటి తప్పిదాలు కూడా నమోదు తిరస్కరణకు దారితీస్తున్నాయి.బడుల్లో వెలుగు చూస్తున్న లోపాలు : జిల్లాలో అపార్ నమోదు ప్రక్రియలో అనేక సమస్యలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా పాఠశాలల్లో విద్యార్థుల వివరాల నమోదు విషయంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పలువురు అంటున్నారు. చాలా చోట్ల ఇంట్లో పిలిచే పేర్లను అధికారిక రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. ఆధార్‌లో ఉన్న పేర్లతో తేడా రావడం వల్ల అపార్ నమోదు నిలిచిపోతోంది. జనన తేదీ నమోదు విషయంలో ఇష్టారీతిన వ్యవహారం జరుగుతోంది. సంవత్సరాలు తప్పుగా నమోదు కావడం వల్ల ఆధార్, అపార్ వివరాల మధ్య పొంతన కుదరడం లేదు. సరైన శిక్షణ లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు డిజిటల్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించలేకపోతున్నారు.

**మారుమూల ప్రాంతాల్లో సాంకేతిక అడ్డంకులు :** అపార్ నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్ ఆధారితమైనది కావడంతో మారుమూల గ్రామాల్లో నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా మారాయి. సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఒకే విద్యార్థి వివరాలను పలుమార్లు నమోదు చేయాల్సి వస్తోంది. ఫలితంగా పొరపాట్లు చోటుచేసుకుంటున్నాయి. ఇది ఉపాధ్యాయులపై భారం పెంచడమే కాకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తోంది.

**సంఖ్యల్లోనే స్పష్టమవుతున్న మందగమనం :** జిల్లాలో అపార్ నమోదు గణాంకాలు పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నాయి. బాన్సువాడ మండలంలో 18,888 మంది విద్యార్థులకు అపార్ నమోదు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 11,570 మందికే జారీ అయింది. దోంగ్లీ మండలంలో 972 మందిలో 687 మందికి మాత్రమే పూర్తయ్యింది. జుక్కల్ మండలంలో 8,258 మందికి గానూ 4,798 మందే అపార్‌లో నమోదయ్యారు. అనేక మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో అపార్ నమోదు విషయంలో నిర్లిప్తత కనిపిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అధికారుల స్పందన :** ఈ విషయంపై అపార్ నమోదు బాధ్యుడు రమణ స్పందిస్తూ, పాఠశాల బాధ్యులకు విద్యార్థుల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని ఇప్పటికే సూచించామని తెలిపారు. నమోదు ప్రక్రియను త్వరలో వేగవంతం చేస్తామని, అవసరమైన చోట సాంకేతిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

**పరిష్కారం ఏమిటంటే? :** అపార్ నమోదు సజావుగా సాగాలంటే పాఠశాల స్థాయిలోనే అవగాహన పెంచాలి. ఆధార్ ఆధారంగా మాత్రమే విద్యార్థి పేరు, జనన తేదీ నమోదు చేయడం తప్పనిసరి చేయాలి. ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. మారుమూల ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. లేకపోతే పవన్ లాంటి విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇలాంటి సమస్యలతో సతమతమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

# టీచర్‌పై విద్యార్థి కిరాతకం.. వేధింపులు వద్దన్నందుకు పెదవులు కోసేశాడు!

**టీచర్‌ను కొంతకాలంగా వేధిస్తున్న 12వ తరగతి విద్యార్థి**

**స్కూల్ మారినా వెంటాడి వేధించిన నిందితుడు**

**పదునైన ఆయుధంతో దాడి చేసి పెదాలు కోసేసిన వైనం**

**ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురిలో జనవరి 26న ఘటన**

**నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు**



ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. 12వ తరగతి విద్యార్థి తన ఉపాధ్యాయురాలిపై అత్యంత కిరాతకంగా దాడికి పాల్పడ్డాడు. పదునైన ఆయుధంతో ఆమె రెండు పెదాలను కోసేసి పరారయ్యాడు. జనవరి 26న మెయిన్‌పురిలో ఈ దారుణం జరిగింది.బాధితురాలి సోదరుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఆగ్రా రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తున్న తన సోదరిని నిందిత విద్యార్థి కొంతకాలంగా వేధిస్తున్నాడు. ఈ విషయంపై గతంలో పేరెంట్-టీచర్ మీటింగ్‌లో విద్యార్థి తల్లికి ఫిర్యాదు చేయగా, ఇకపై అలా జరగదని ఆమె హామీ ఇచ్చారు. అయినప్పటికీ విద్యార్థి ప్రవర్తనలో మార్పు రాలేదు.విద్యార్థి వేధింపులతో విసిగిపోయిన టీచర్, చివరకు ఆ స్కూల్‌లో ఉద్యోగానికి రాజీనామా చేసి మరో పాఠశాలలో చేరారు. అయితే, నిందితుడు ఆమె కొత్త స్కూల్ ఆచూకీ తెలుసుకుని, రోజూ ఆమెను వెంబడించడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో జనవరి 26న ఆమె విధులకు వెళ్తుండగా మార్గమధ్యంలో అడ్డగించి, పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ఆమె రెండు పెదాలను కోసేసి అక్కడి నుంచి పారిపోయాడు.ఈ ఘటనపై కొత్వాలి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫతే బహదూర్ సింగ్ మాట్లాడుతూ, బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడి కోసం గాలిస్తున్నామని, అతడిని అదుపులోకి తీసుకున్న తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు.

# మున్సిపల్ పోరులో హామీల బాండ్ పేపర్

**సుల్తానాబాద్ లో సొంత డబ్బుతో సంక్షేమ పథకాలకు అభ్యర్థి హామీ**

**పెళ్లికి రూ.25 వేలు, ఆడపిల్ల పుడితే రూ.10 వేలు అందిస్తానని వెల్లడి**

**బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం**




తెలంగాణలో మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగియగా.. బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవడానికి వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని హామీ ఇస్తున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పోరులో నిలిచిన ఓ అభ్యర్థి తనను గెలిపిస్తే సొంత డబ్బుతో సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ మేరకు తన హామీలను బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఆ బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటేయాలంటూ ప్రచారం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే..సుల్తానాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు నుంచి ఆల్ ఇండియా ఫ్వార్వార్డ్ బ్లాక్ పార్టీ తరఫున గొట్టం మహేశ్ పోటీ చేస్తున్నారు. తనను గెలిపిస్తే చేపట్టబోయే పనులు, వార్డు ప్రజల సంక్షేమం కోసం అమలు చేయబోయే పథకాలను మహేశ్ ఓ బాండ్ పేపర్ పై రాసి మరీ విడుదల చేశారు. వార్డులో పెళ్లి చేసుకునే యువతులకు రూ.25,016 కానుక, ఆడపిల్ల పుడితే రూ.10,016, మగ పిల్లాడు పుడితే రూ.5,016 అందిస్తానని చెప్పారు. ఈ హామీలను అమలు చేయలేకపోతే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ లో పేర్కొన్నారు.

# ప్రజలు తిరస్కరించినా ప్రచారం కోసం పాకులాట.. ప్రశాంత్ కిశోర్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం

**బీహార్ ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలంటూ జన్ సురాజ్ పార్టీ పిటిషన్**

**విచారణకు తిరస్కరిస్తూ పీకే పై సీజేఐ ఫైర్**

**238 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క సీటూ గెలవలేదని వ్యాఖ్య**



"బీహార్ ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారనేది స్పష్టంగా తెలిసిపోయింది.. ఇప్పుడు మీరేమో ఈ కోర్టును మీ ప్రచారం కోసం వాడుకుని లబ్ధి పొందాలని చూస్తున్నారా..?" అంటూ జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలంటూ జన్ సురాజ్ పార్టీ తరఫున దాఖలు చేసిన పిటిషన్ ను విచారించేందుకు సీజేఐ తిరస్కరించారు. ఈ పిటిషన్ ను బీహార్ హైకోర్టుకు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జన్ సురాజ్ పార్టీ తరఫున హాజరైన లాయర్లకు ఆయన పలు ప్రశ్నలు సంధించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార జేడీయూ, బీజేపీ కూటమి అవకతవకలకు పాల్పడిందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సంక్షేమ పథకం పేరుతో మహిళలకు రూ.10 వేలు పంచిందని జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. రాష్ట్రంలోని ప్రతీ ఇంట్లో ఒక మహిళకు రూ.10 వేలు అందజేసిందని, అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ, బీజేపీ కూటమి ఘన విజయానికి ఇదే కారణమని విమర్శించింది.ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలన్న న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధమని ఆరోపిస్తూ ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అసెంబ్లీ ఫలితాలు చెల్లవంటూ తీర్పు వెలువరించాలని జన్ సురాజ్ పార్టీ కోరింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 238 సీట్లలో పోటీచేసిన జన్ సురాజ్ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేదనే విషయాన్ని గుర్తుచేసింది. దీనిని బట్టి బీహార్ ప్రజలు మిమ్మల్ని (ప్రశాంత్ కిశోర్) తిరస్కరించారని స్పష్టంగా అర్థమవుతోందని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం న్యాయవ్యవస్థ ద్వారా ప్రచారం పొందేందుకే ఈ పిటిషన్ దాఖలు చేశారని విమర్శిస్తూ పిటిషన్ ను బీహార్ హైకోర్టుకు రీడైరెక్ట్ చేసింది.

# కేంద్ర 'గణన' ఓ ఎత్తుగడ



కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో ఇది రాహుల్‌గాంధీ సాధించిన విజయమని కాంగ్రెస్ నాయకులు సంబురపడుతున్నారు. కానీ, ప్రధాని ఎత్తుగడలను పరిశీలిస్తే అసలు విషయం బోధపడుతుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కులగణనపైనే ప్రధానంగా ప్రచారం సాగింది. కులగణన జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా.. కులం పేరుతో విడదీయడానికి ప్రయత్నిస్తున్నారని, విడిపోతే చెడిపోతామని కులగణనకు వ్యతిరేకంగా ప్రధాని మోదీ బలంగా గళం వినిపించారు. తీరా చూస్తే మహారాష్ట్రలో బీజేపీ కూటమి భారీ విజయం సాధించింది. బీజేపీ మొదటినుంచి కులగణనను వ్యతిరేకిస్తూ వచ్చింది. 'హిందువులం బంధువులం' అనే ఆర్‌ఎస్‌ఎస్ నినాదం పైకి వినిపించకపోయినా.. కాంగ్రెస్, ఇతర పక్షాలు కులగణన అంశాన్ని తెరపైకి తెచ్చిన ప్రతీసారి విడిపోతే చెడిపోతామని బీజేపీ చెబుతూ వస్తున్నది. అలాంటి బీజేపీ ప్రభుత్వం హఠాత్తుగా ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్నట్టు ప్రకటించడం గమనార్హం. ఈ మేరకు ఏప్రిల్ 30న జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో తొలుత బీహార్‌లో కులగణన జరిగింది. తర్వాత తెలంగాణ, కర్ణాటకలో నిర్వహించారు. కర్ణాటకతోపాటు తెలంగాణలో కులగణన తప్పులతడకగా ఉందని విమర్శలు వచ్చాయి. తమ కులం జనాభాను తగ్గించారని కొన్ని సామాజికవర్గాలు ఆరోపణలు చేశాయి. అధికార పార్టీ నాయకులు సైతం కులాల లెక్కలు సరిగ్గా లేవని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో జరిగిన కులగణన రాజకీయంగా ఉపయోగపడవచ్చేమో కానీ, అవి చట్టబద్ధం కావు. జనాభా లెక్కల సేకరణ అంశం కేంద్రం పరిధిలోనిది కావడమే అందుకు కారణం. ఆ విషయం తెలిసినా రాజకీయ కారణాలతో కొన్ని రాష్ట్రాలు కులాల లెక్కలు తీస్తూనే ఉన్నాయి. కులగణన చేపట్టాలని భారత్ జోడో యాత్ర సమయంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఇది రాహుల్ విజయమని కాంగ్రెస్ నాయకుల ప్రచారం. ఇది సమాజ్‌వాదీ పార్టీ విజయమనేది అఖిలేష్ యాదవ్ అభిప్రాయం. ఇది మన విజయమని బీహార్ పాలకుల వాదన. జనతా దళ్, లోక్ జనశక్తి, ఎన్సీపీ, డీఎంకే పార్టీలు తమ విజయమని చెప్పుకోగా, బీజేపీ మిత్రపక్షాలు జేడీయూ, ఎల్‌జేపీ (రాం విలాస్ పాశ్వాన్) పార్టీలు తమ విజయమని ప్రకటిస్తున్నాయి. కులగణన డిమాండ్ చేయడమంటే దేశ ద్రోహమేనని, దేశాన్ని కులం పేరుతో విభజించే ప్రయత్నమని మొన్నటివరకు విమర్శించిన బీజేపీ సైతం ఇది మోదీ సామాజిక విప్లవమని గొప్పగా చెప్తున్నది. ఈ విజయం ఎవరిదనే విషయాన్ని పక్కనపెడితే ఇప్పటి వరకు స్వతంత్ర భారతంలో కులగణన చేయలేదనేది వాస్తవం. కులగణన వల్ల దేశంలో ఏ సామాజికవర్గం వారు ఎంత మంది ఉన్నారనే విషయం తేటతెల్లమవుతుంది. తద్వారా సామాజిక, రాజకీయరంగాల్లో ఆయా కులాలకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం వద్ద లెక్కలు అందుబాటులో ఉంటాయి. అయితే, కులగణన తమ విజయమని కాంగ్రెస్ చెప్పుకొంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఐదు దశాబ్దాల పాటు అధికారంలో ఉన్నా సామాజిక న్యాయం కోసం కులగణన చేయాలనే ఆలోచన రానందుకు కూడా కాంగ్రెస్ బాధ్యత వహించాలి. కులగణనను అంత తీవ్రంగా వ్యతిరేకించి, చివరకు బీజేపీ నాయకులూ ఊహించని, ఆశించని విధంగా ఎలాంటి ముందస్తు ప్రచారం లేకుండా హఠాత్తుగా మోదీ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల తాత్కాలికంగా రాహుల్‌గాంధీకి క్రెడిట్ రావచ్చు. కానీ, కాంగ్రెస్ ముక్త్ భారత్ కోరుకునే మోదీ ఆ పార్టీకి ఉపయోగపడే నిర్ణయం తీసుకుంటారా? ఇక్కడే అసలు మతలబు ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ చేతిలో ఉన్న ఏకైక ఆయుధం కులగణన. మైనారిటీ మంత్రం కూడా కాంగ్రెస్‌ను గట్టెక్కించలేకపోతున్నది. కాంగ్రెస్ ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు రెండేండ్లలోపే తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్నాయి. తెలంగాణలో పాలన, హామీ ల అమలు చూసి తమను గెలిపించాలని మహారాష్ట్రలో కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం చేసింది. కానీ, బీజేపీకి ఊహించని మెజారిటీ వచ్చిం ది. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు ప్రయోజనం కలిగించే నిర్ణయం మోదీ ఎందుకు తీసుకుంటారు? కాంగ్రెస్ చేతిలో ఉన్న చివరి ఆయుధాన్ని సైతం లాగేసుకోవడానికే మోదీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. సాధారణంగా 2025లో జనాభా లెక్కల సేకరణ ప్రారంభం కావాలి. లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత అధికారికంగా ప్రకటించడానికి రెండేండ్ల సమయం తీసుకుంటారు. ఇప్పటికే ఈ ఏడాది ప్రథమార్ధం చివరికి వచ్చేశాం. ఇంకా జనాభా లెక్కల సేకరణ మొదలుకాలేదు. అంటే 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల నాటికి జనాభా లెక్కల సేకరణ పూర్తి చేసి, అధికారికంగా ప్రకటించే అవకాశాలు తక్కువే. కులగణన చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకున్నందున ఇకపై కులగణన కోసం కాంగ్రెస్ డిమాండ్ చేయలేదు. ముందుగానే రాహుల్‌ను మోదీ కట్టడి చేసేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అంశానికి, కులగణన నిర్ణయానికి ఓ సారూప్యత ఉన్నది. 2004 ఎన్నికలకు ముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేయగా, ఉచిత విద్యుత్తు ఇస్తే కరెంట్ తీగలు బట్టలు ఆరేసుకోవడానికి పనికొస్తాయని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయాక టీడీపీ తొలి సమావేశంలోనే తాము మళ్లీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్తు ఇస్తామని చంద్రబాబు ప్రకటించారు. సంస్కరణలవాది అని బాబును ఆకాశానికెత్తిన మీడియా సైతం ఏంటీ ఈ యూటర్న్ అని విమర్శించింది. ఈ హామీ అసలు ఉద్దేశం ఏమిటనేది పార్టీ నేతలకు చంద్రబాబు వివరించారు. 'మనం ఉచిత విద్యుత్తు సాధ్యం కాదని వాదించినంతకాలం అది కాంగ్రెస్‌కు మైలేజీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో సైతం ఇదే ప్రధాన అంశమైతే మనకు ఇబ్బంది. యూటర్న్ అని మీడియా చెప్పినా ఫర్వాలేదు. మేం కూడా ఉచిత విద్యుత్తు ఇస్తామని ప్రకటిస్తే ఆ అంశం ఎన్నికల్లో ప్రధానాంశం కాకుండాపోతుంది. మనకు కావలసింది అదే' అని చంద్రబాబు పార్టీ నేతలతో చెప్పారు. ఇప్పుడు మోదీ సరిగ్గా అదే చేశారు.

# పొరుగుకు నీటికోట తాళాలు




తలాపున పారుతున్న గోదారిగంగను కొండలెక్కించుకున్నం. సాగునీటికి, తాగునీటికి ఢోకా లేకుండా వరుస ఎత్తిపోతలతో నీటికి నడకలు నేర్పినం. నీరు పారింది. తెలంగాణ సాగు బాగుపడింది. నెర్రెలుబారిన నేల దేశానికే అన్నపూర్ణగా ఎదిగింది. ఇదంతా కేసీఆర్ సాధించిన విజయ గాథ. కానీ, ఇప్పుడు మన నీటికోట తాళాలను తెలంగాణ విరోధుల చేతికిస్తున్నారు. గోదారిని చెరబట్టేందుకు పొరుగు సీఎం చంద్రబాబు, దూరాలకు తరలించుకుపోయేందుకు ప్రధాని మోదీ ఎత్తులు వేస్తున్నారు. గోదారిని కొల్లగొట్టి, తెలంగాణను ఎండబెట్టే దారుణానికి ఒడిగడుతున్నారు. చంద్రబాబు పోలవరం రిజర్వాయర్‌ను విస్తరించి బొల్లపల్లి రిజర్వాయర్‌కు అటునుంచి బనకచర్లకు నీటిని మళ్లించేందుకు పావులు కదుపుతున్నారు. 200 టీఎంసీలకుపైగా నీటిని ఎగరేసుకుపోయే పన్నాగమిది. జాతీయ ప్రాజెక్టుగా చెప్పుకొనే పోలవరంలో కేం ద్రం అనుమతి లేకుండానే మార్పులుచేర్పులు చేయాలంటే సాధ్యమా? అంటే ఢిల్లీ మిలాఖతు కూడా ఇందులో ఉందని స్పష్టంగా అర్థమవుతున్నది. దరఖాస్తులు లేవు, అనుమతులూ లేవు. కానీ, పోలవరం-బనకచర్ల లింకుకు కేంద్రం రూ.3 వేల కోట్లు ఇస్తానని చెప్పడమే అందుకు తార్కాణం. చంద్రబాబు అధికారంలోకి రాగానే బనకచర్లను ఎత్తుకోవడం, అదేవిధంగా తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన కొత్తలోనే ఇదే అదనుగా గోదావరి-కావేరి అనుసంధానం ప్రతిపాదనను కేంద్రం బయటకు తేవడం కాకతాళీయం ఏమీ కాదు. పోలవరాన్ని పరుగులు పెట్టించడానికి ఏకంగా ప్రధాని రంగంలోకి దిగడం గమనార్హం. గోదారి జలాలు తెలంగాణకు దక్కకుండా ఎగరేసుకుపోయి ఎక్కడెక్కడో జలసంతర్పణ చేస్తామనటం విడ్డూరం. ఏపీ, కేంద్రం ఈ విషయంలో తోడుదొంగల్లా వ్యవహరిస్తున్నాయనేది నూటికి నూరుపాళ్ల వాస్తవం. ఇలా రెండువైపుల నుంచి జరుగుతున్న దాడి వల్ల తెలంగాణ ప్రయోజనాలు గోదారిలో మునిగిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ జలదోపిడీకి సీఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెండింతలుగా వంతపాడుతున్నది. ఒకటి, తెలంగాణ గోదారి జలాల హక్కులను కాపాడటంలో నిర్లిప్తంగా ఉండిపోవడం. రెండు, తెలంగాణ గోదారి జలాలు గరిష్ఠంగా వినియోగించుకునేందుకు మహత్తరమైన వ్యవస్థను కలిగిన కాళేశ్వరాన్ని కేవలం మేడిగడ్డలోని ఒక్క పిల్లర్ కుంగిపోయిందనే సాకుతో కాటగలపడం. మన ప్రాజెక్టులను మనమే నిర్వీర్యం చేసుకొని పొరుగువారి, ఇంకా అవతల ఉన్నవారి ప్రాజెక్టులు నింపేందుకు నీటిని వదిలేయడం మన కన్నును మనమే పొడుచుకోవడం తప్ప మరొకటి కాదు. పొరుగు రాష్ట్రం, కేంద్రం అడుగడుగునా కాళ్లల్లో కట్టెలు పెట్టినా తెలంగాణ నీటిహక్కును కాపాడేందుకు కేసీఆర్ తెగించి కొట్లాడారు. కాళేశ్వరం వంటి అద్భుతమైన, అద్వితీయమైన ప్రాజెక్టును కట్టారు. కానీ, ఇప్పుడు అదంతా గోదారిలో కలిపి పొరుగు జలదోపిడీకి గేట్లు ఎత్తేందుకు సిద్ధమయ్యారు కాంగ్రెస్ పాలకులు. పైనుంచి మహారాష్ట్ర ప్రాజెక్టుల వల్ల గోదారి నీళ్లు మనకు ఎటూరావు. దిగువన వస్తాయన్న చోట కట్టిన ప్రాజెక్టును చేజేతులా చంపి పొరుగువారికి తోడుపడాలని తహతహలాడుతున్నారు. మరి తెలంగాణ ప్రజానీకం, ముఖ్యంగా రైతాంగం ఏం కావాలి? అనేది ప్రశ్న.

# కాఫీ తాగడానికే కాదండోయ్ ఇలా తలస్నానం చేస్తే తెల్లజుట్టు నల్లగా మారి పొడుగ్గా పెరుగుతుందట..

జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. కాఫీ మంచి సౌందర్య సాధనంగా పనిచేస్తుంది. అందాన్ని కాపాడడంలో కాఫీ కీ రోల్ పోషిస్తుంది. కాఫీని వాడడం వల్ల చర్మానికి, జుట్టుకి ఎంతో మేలు చేస్తుంది. కాఫీ మిశ్రమంతో జుట్టు బలంగా, మెరుస్తూ ఉండేలా చేసుకోవచ్చు.. అదేలాగంటే కాఫీ పౌడర్ తో చేసిన హెయిర్ మాస్క్ కురులకు మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. జుట్టు బలంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు తోడ్పడుతుంది. ఇందుకోసం కాఫీ పౌడర్‌లో కావాల్సినంత కొబ్బరి నూనె కలిపి తలకు పట్టించి 20 నిమిషాల పాటు అలాగే వదిలేయాలి. 20 నిమిషాల తర్వాత తలస్నానం చేసేయాలి. ఇలా కనీసం వారానికి రెండు సార్లు చేయాలి. కాఫీ పౌడర్ తో వారం లో 2 సార్లు ఇలా మాస్క్ వేసుకుంటే జుట్టు నల్లగా మారే అవకాశముంది. జుట్టు సంరక్షణలో కాఫీని వాడేందుకు మరో పద్ధతి కూడా ఉంది. ఇందుకోసం ఒక గిన్నెలో కప్పు పెరుగు, చెంచా కాఫీపొడి, అరచెక్క నిమ్మరసం వేసి బాగా కలుపుకోవాలి.. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పూర్తిగా పట్టించాలి. తలంతట పూర్తిగా అప్లై చేసిన అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే చాలు. ఈ ప్యాక్‌తో జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేసి కేశాలకు మృదువు, మెరుపును తెస్తుంది. మరోక పద్ధతిలో ఒక స్పూన్ కాఫీ పొడి, మయోనైజ్, గ్లిజరిన్ తీసుకుని బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ





మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి శిరోజాల చివర్ల వరకు స్మూత్‌గా అప్లై చేసుకోవాలి. సుమారు అరగంట నుంచి 45 నిమిషాల పాటు ఆరనిచ్చి తక్కువ గాఢత కలిగిన షాంపుతో స్నానం చేస్తే చాలు. కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచి, శిరోజాలు చిట్లకుండా సంరక్షిస్తుంది.

**రూ.51 కోట్ల విలువైన బంగారు టాయిలెట్ చోరీ.. దొంగకు ప్రత్యేక శిక్ష!**

కాఫీ తో మరో పద్ధతిలో కూడా హెయిర్ ప్యాక్ తయారు చేసుకోవచ్చు. ఇందుకోసం ఒక స్పూన్ కాఫీ పొడికి రెండు విటమిన్ ఈ క్యాప్సుల్స్ కలిపి తలంతటా రాసి అరగంట ఆరనివ్వాలి. ఆ తరువాత గోరు వెచ్చని నీటితో వాష్ చేసుకోవాలి. క్రమం తప్పకుండా తరచూ ఇలా చేస్తూ ఉంటే.. కొద్దిరోజుల్లోనే నల్లటి ఒత్తైన జుట్టు మీ సొంతమవుతుంది.

# ఒంట్లో కొలెస్ట్రాల్ మాయం చేసే బ్లాక్ చాక్లెట్.. మ్యాజిక్ తెలిస్తే





బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది చాక్లెట్స్ అంటే దాదాపు అందరికీ ఇష్టమే.. అయితే, చాక్లెట్స్‌లో డార్క్ చాక్లెట్ తినడం వల్ల కలిగే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. అందుకే చాలా మంది తరచూ డార్క్ చాక్లెట్స్ తింటుంటారు. డార్క్ చాక్లెట్లలో ఉండే కోక్ శరీరానికి చాలా ప్రయోజనాలు కలిగిస్తుంది. ముఖ్యంగా రక్తపోటును తగ్గించడంలో డార్క్ చాక్లెట్లు బాగా ఉపయోగపడతాయి. బ్లాక్ చాక్లెట్లో దీ, జు, ఖ% విటమిన్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఎండార్ఫిన్ విడుదలను ప్రోత్సహిస్తాయి. ఎండార్ఫిన్ ఒత్తిడి వల్ల దుష్ప్రభావాలను తగ్గించి, ప్రశాంతతను, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. డార్క్ చాక్లెట్లలో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. డార్క్ చాక్లెట్లలో ఉండే ఫ్లేవనాయిడ్స్ మన శరీరానికి చాలా ముఖ్యం. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. హృదయ సంబంధ సమస్యలను తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్లు ఇన్సులెన్స్ రెసిస్టెన్స్‌ను తగ్గించి, మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. అయితే, బ్లాక్ చాక్లెట్స్ తినటం వల్ల కూడా అంతే ఆరోగ్యం అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా బ్లాక్ చాక్లెట్ లో ప్రత్యేకమైన కెఫీన్ ఉంటుంది. ఇది ఎంతగానో శరీరానికి సహాయపడుతుంది. ప్రతిరోజు బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా సులభంగా తగ్గిపోతాయి. బ్లాక్ చాక్లెట్‌లో లభించే పొటాషియం గుండెకు కూడా ఎంతో మేలు చేస్తుంది. అంతేకాకుండా దీర్ఘకాలిక వ్యాధులను రాకుండా రక్షిస్తుంది. ముఖ్యంగా శరీరంలోని కొలెస్ట్రాల్ పరిమాణాలు పెరగడం వల్ల ఎదురయ్యే సమస్యల నుంచి కూడా బ్లాక్ చాక్లెట్ రక్షిస్తుంది. బ్లాక్ చాక్లెట్ తింటే గుండె పనితీరు కూడా మెరుగుపడుతుందని కొంతమంది ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. కొంతమందిలో బ్లాక్ చాక్లెట్ తినడం వల్ల నొప్పులు కూడా తొలగిపోతాయి. దీనివల్ల శరీరానికి ఎంతో హాయి లభిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకోవాలనుకునే వారు తప్పకుండా బ్లాక్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుంది.

# పచ్చి క్యారెట్ వర్సెస్ ఉడికించిన క్యారెట్.. ఏది బెస్ట్? ఇది తెలిస్తే మీ అభిప్రాయం మార్చుకుంటారు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు నిత్యం వాడుకలో ఉండే ఒక కూరగాయ. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే క్యారెట్‌లను పచ్చిగా తింటే ఎక్కువ లాభమా, లేదా వండినవి తింటే ఎక్కువ ప్రయోజనమా అనే చర్చ తాజాగా మొదలైంది. జిమ్ ట్రైనర్ రాల్టన్ డిసౌజా చేసిన ఒక వైరల్ వీడియో ఈ సంభాషణకు తెర లేపింది. క్యారెట్‌లోని కీలక పోషకాలను శరీరం ఎలా గ్రహిస్తుంది? పచ్చివి, వండినవి రెండింటిలో ఏది ఉత్తమం? వంటి అంశాలపై ఇప్పుడు లోతుగా పరిశీలిద్దాం. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఇంట్లోనూ క్యారెట్‌లు ఒక ప్రధాన ఆహార పదార్థం. అవి రుచిని, పోషకాలను అందిస్తాయి. పచ్చిగా తిన్నా, వండినా అవి పోషకమైనవే. అయితే, క్యారెట్‌ల ఆరోగ్య ప్రయోజనాలను పూర్తిగా పొందడానికి వాటిని ఎలా తినాలి? పచ్చి క్యారెట్‌లు ఆరోగ్యకరమా, వండినవి ఆరోగ్యకరమా అనే అంశంపై జిమ్ ట్రైనర్ రాల్టన్ డిసౌజా విడుదల చేసిన కొత్త వీడియో ఒక ఆసక్తికరమైన చర్చను లేవనెత్తింది.

**పచ్చిదా.. వండినదా.. ఏది తినాలి?**

క్యారెట్‌లలో బీటా-కెరోటిన్ ఉంటుంది, ఇది శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ కళ్ళకు, రోగనిరోధక వ్యవస్థకు, చర్మానికి ముఖ్యమైన పోషకం. అయితే, డిసౌజా గుర్తుచేసినట్లుగా, మీరు పచ్చి క్యారెట్‌లను తిన్నప్పుడు, మీ శరీరం కేవలం 3 నుండి 4 శాతం బీటా-కెరోటిన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అయితే, క్యారెట్‌లను వండటం వల్ల బీటా-కెరోటిన్ శోషణ దాదాపు 40 శాతం వరకు పెరుగుతుంది. అంటే, క్యారెట్‌లను ఆవిరి పట్టడం, ఉడికించడం లేదా పాన్-ఫ్రై చేయడం ద్వారా వాటిని మరింత ఆరోగ్యకరంగా మార్చవచ్చు. విటమిన్ ఎ కొవ్వులో కరిగేది కాబట్టి, అది శరీరానికి సులభంగా అందడానికి వండిన క్యారెట్‌లకు కొద్దిగా నెయ్యి లేదా నూనెను జోడించమని కూడా ఆయన సిఫార్సు చేస్తున్నారు.

**క్యారెట్ వివాదంపై నెటిజన్ల స్పందన**

ఈ చర్చ ఇప్పుడు సోషల్ మీడియాకు విస్తరించింది, చాలా మంది తమ అభిప్రాయాలను పచ్చి క్యారెట్‌లు లేదా వండిన క్యారెట్‌లను తినే ఉత్తమ పద్ధతిపై పోస్ట్ చేస్తున్నారు. కొందరు వినియోగదారులు పచ్చి క్యారెట్‌లను క్రంచీగా, రుచికరమైన స్నాక్‌గా ఇష్టపడుతున్నామని పేర్కొన్నారు. మరికొందరు క్లాసిక్ వంటకాలైన సబ్జీలు, ఖిచిడి వంటి వాటిలో వండిన క్యారెట్‌లను ప్రధానంగా ఉపయోగిస్తారని ఎత్తి చూపారు. ఒక వినియోగదారుడు అయితే, ఇది 'గాజర్ కా హల్వా'ను ఆస్వాదించడానికి మరో సాకు అని సరదాగా వ్యాఖ్యానించారు.

**పచ్చి క్యారెట్‌లు లేదా వండినవి ఏవి తినాలి?**

పచ్చివి, వండిన క్యారెట్‌లకు వాటికవే ప్రయోజనాలు ఉన్నాయి.



పచ్చి క్యారెట్‌లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని ఎక్కువసేపు కలిగిస్తుంది జీర్ణక్రియ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. దీనికి విరుద్ధంగా, క్యారెట్‌లను వండటం వల్ల పోషకాల శోషణ పెరగవచ్చు మరియు ఆహార విషయాన్ని తగ్గించవచ్చు. పోషకాహార నిపుణులు క్యారెట్‌లను ఆవిరి పట్టాలని లేదా సగం ఉడికించాలని, వాటి పోషక విలువలు అలాగే ఉండేలా అతిగా ఉడికించకూడదని సిఫార్సు చేస్తున్నారు. చివరికి, క్యారెట్‌లను తినడానికి ఉత్తమ పద్ధతి వ్యక్తిగత అభిరుచి పోషకాహార అవసరాలపై ఆధారపడి ఉంటుంది. మీరు వాటిని పచ్చిగా ఇష్టపడినా లేదా వండినవి ఇష్టపడినా, మీ ఆహారంలో క్యారెట్‌లను చేర్చడం మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన పద్ధతి.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..! నమ్మలేని లాభాలు





పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి వివరాలు నిపుణుల మాటల్లో మీకోసం.. పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్థం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ (%ాజఖీూ%) ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
RNI TGTEL/25/A5065





# సందేశంతో సుమతీ శతకం

అమర్దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటించిన ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'సుమతీ శతకం' నేడు ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. ఎం.ఎం.నాయుడు దర్శకత్వంలో సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నది. ఈ సందర్భంగా గురువారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సకుటుంబ కథా చిత్రమిదని, వినోదానికి పెద్దపీట వేశామని హీరో అమర్దీప్ చౌదరి అన్నారు. ఈ కథలో అంతర్లీనంగా చక్కటి సందేశం ఉంటుందని దర్శకుడు ఎం.ఎం.నాయుడు పేర్కొన్నారు. అందరికి అందుబాటులో ఉండేందుకు సింగిల్ స్క్రీన్స్‌లో 100, మల్టీప్లెక్స్‌లో 150 రూపాయలుగా టికెట్ ధరలను నిర్ణయించామని నిర్మాత తెలిపారు. టేస్టీ తేజ, మహేష్ విట్ట, జేడీవీ ప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, రచన-దర్శకత్వం: ఎం.ఎం.నాయుడు.

# రియా చక్రవర్తి రీఎంట్రీ

బాలీవుడ్ హీరో సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య ఉదంతం యావత్ దేశాన్ని కలచివేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయన ప్రేయసి రియా చక్రవర్తి జైలు జీవితాన్ని గడిపారు. అయితే సుశాంత్ ఆత్మహత్య విషయంలో రియా చక్రవర్తికి ఏం సంబంధం లేదని తీర్పు వెలువరిస్తూ గత ఏడాది సీబీఐ కేసును మూసి వేసింది. ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంగా బాలీవుడ్‌లో రీ ఎంట్రీ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది రియా చక్రవర్తి. చివరకు నెట్‌ఫ్లిక్స్ ఫ్యామిలీ బిజినెస్ వెబ్ సిరీస్‌లో అవకాశం దక్కించుకుంది. ఇటీవలే ఈ సిరీస్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా రియా చక్రవర్తి సోషల్‌మీడియాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ఏడేళ్ల విరామం తర్వాత తిరిగి కెమెరా ముందుకు రావడం ఆనందంగా ఉందని, ఈ క్షణాలను నమ్మలేకపోతున్నానని, కెరీర్ ముగిసిపోతుందనుకునే తరుణంలో తన ధైర్యమే కాపాడిందని రియా చక్రవర్తి పోస్ట్‌లో పేర్కొంది.





# ఉదయ్‌పూర్‌లో పెళ్లి

## 26న విజయ్-రష్మికల వివాహం

గత ఏడాది అక్టోబరులో విజయ్ దేవరకొండ రష్మికా మందన్నాల నిశ్చితార్థం జరిగినప్పట్నుంచి వీరి వివాహ తేదీ ఎప్పుడు? అనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నెల 26న ఈ ప్రేమికులు... భార్యాభర్తలు కానున్నారు. రాజస్తాన్‌లోని ఉదయ్‌పూర్ ప్యాలెస్ వీరి పెళ్లికి వేదిక కానుంది. ఇంకా 20 రోజులే ఉన్నందున ఇటు విజయ్ అటు రష్మిక కుటుంబ సభ్యులు జోరుగా పెళ్లి పనులతో బిజీగా ఉన్నారు. ఇరువైపు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ పెళ్లి జరగనుంది. అలాగే హైదరాబాద్‌లో మార్చి 4న సినీ, రాజకీయ ప్రముఖులు, ఇతర సన్నిహితుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఏర్పాటు చేయాలనుకుంటున్నారని సమాచారం. ఇక గతంలో 'గీత గోవిందం, డియర్ కామ్రేడ్' చిత్రాల్లో విజయ్‌రష్మిక జంటగా నటించిన సంగతి గుర్తుండే ఉంటుంది. తాజాగా వీరి కాంబినేషన్‌లో మూడో సినిమాగా 'రణబాలి' రూపొందుతోంది. ఈ చిత్రం సెప్టెంబరు 11న విడుదల కానుంది.

# అలా జరగాలని కోరుకోండి!

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మలతో ముడిపడిన ఈ కథలో అల్లు అర్జున్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారని సమాచారం. ఈ సినిమాలో కథానాయికగా దీపికా పడుకోన్ నటిస్తున్నది. కీలకమైన అతిథి పాత్రలో మృణాల్ ఠాకూర్ కనిపించనుందని ప్రచారం జరుగుతున్నది. ఈ భామ ఇప్పటికే షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని వార్తలొచ్చాయి. వీటిపై తాజా ఇంటర్వ్యూలో స్పందించింది మృణాల్ ఠాకూర్. అల్లు అర్జున్-అట్లీ ఈ సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతున్నది? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు మృణాల్ బదులిచ్చింది. 'నిజంగా నేను ఆ సినిమాలో నటిస్తున్నానా? అలాంటి అద్భుతం జరగాలని మీరు ప్రార్థించండి. ఒకవేళ ఈ వార్త నిజమైతే మనందరం సెలబ్రేట్ చేసుకుందాం' అంటూ కాస్త వ్యంగ్యంగా సమాధానమిచ్చింది. దీంతో ఈ పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌లో మృణాల్ ఠాకూర్ ఇంకా ఖరారు కాలేదని, ఇప్పటివరకు వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని తేలిపోయింది. అయితే రెండో నాయిక పాత్ర కోసం జాన్వీకపూర్‌తో పాటు మృణాల్ పేరును చిత్ర బృందం పరిశీలిస్తున్నదని ఫిల్మ్‌నగర్ టాక్.



# హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు: ఆనంద్ దేవరకొండ

"నటీనటులకు తొలి సినిమా ఎంత ముఖ్యమో నాకు తెలుసు. అలాగే యూనిట్ కష్టం కూడా తెలుసు. అందుకే 'శ్రీ చిదంబరంగారు' ఈవెంట్‌కి వచ్చాను. ఈ మూవీ టీజర్ ఎంతో నచ్చింది. హీరో అంటే కేవలం హీరోయిజమే కాదు. జనాలకు నమ్మకం కూడా ఇవ్వాలి. ఈ సినిమా ఇంటెన్షన్ అదే. ఈ మూవీలో హీరో పాత్ర చేయడం చాలా కష్టం. కానీ, వంశీని చూశాక ఎంతో కన్విన్సింగ్‌గా అనిపించింది. ఇలాంటి సినిమాలను మన ప్రేక్షకులు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. వంశీ తుమ్మల, సంధ్యా వశిష్ట జంటగా నటించిన చిత్రం 'శ్రీ చిదంబరంగారు'. వినయ్ రత్నం దర్శకత్వం వహించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా వినీషా రెడ్డి, చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ మూవీని వంశీ నంది పాటి నేడు విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ప్రీ రిలీజ్ వేడుకకి సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి, ఆనంద్ దేవరకొండ, నిర్మాత, నటి నిహారిక కొణిదెల అతిథులుగా హాజరై, 'శ్రీ చిదంబరం గారు' సక్సెస్ అవ్వాలని ఆకాంక్షించారు. వంశీ నంది పాటి మాట్లాడుతూ "ఇన్‌సెక్యూరిటీని దాటి జీవితంలో ఎలా ఎదగాలి అనేది ఈ చిత్రకథ. అన్నీ కోల్పోయాం అనుకునేవాళ్లకు స్ఫూర్తి, ధైర్యం నింపే సినిమా ఇది" అని చెప్పారు. "హీరో కావాలనే నా కల 'శ్రీ చిదంబరంగారు'తో నెరవేరింది" అన్నారు వంశీ తుమ్మల.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.